302028

ఆరోగ్య ఫార్మసీ,
నందికొట్కూరు, కర్నూలు (ఎ.పి.)
పాము కాటుకు సంజీవి యున్నది. విష మెక్కి ప్రమాదస్థితిలోనున్న మనుష్యుడు 2 నిముషములకే లేచి కూర్చుండును. సీసా రు. 3/—లు. (2) స్త్రీల సమస్త తెల్లచెరుగులు 1 వారమునకే 90 శాతం బాగు చేసెడి మందు గలదు. సీసా రు. 3/- వెల తక్కువయినా గుణము చెప్పినట్లే యుండును. పోస్టేజి రు. 1/- అదనము.

ఆంధ్రపత్రిక

Regd. No. M. 1118 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 51 : సంచిక 164

కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ వారి
* బసంత కుసుమాకర రస *
మూత్రవ్యాధులను, వార్ధక్య సంబంధమైన వ్యాధులను నశింపజేయును.
కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ & కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్,
18/1 & 19, లోయర్ చిత్పూర్ రోడ్,
కలకత్తా - 1.

బుధవారం 16-9-1964 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS File Copy 6 పుటలు 8 పైసలు

Dept. of Information and Public Relations, Hyd.

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రతిపాదన బుట్టదాఖలు

హోస్పేటలో నిర్మించే అవకాశం:

రాష్ట్ర ఉన్నతాధికారి ప్రకటన

జపాన్ సహాయం పొందడం మంచిదని అభిప్రాయం

(స్వకీయవిలేఖరి) విశాఖపట్టణం, సెప్టెంబరు 15 :

దక్షిణాదికి ఉద్దేశిస్తున్న ఉక్కుకర్మాగారం ఆంధ్రప్రదేశ్‌కురాదని, అనేక కారణాలవల్ల విశాఖపట్టణంలో దాని నిర్మాణం జరగదని రాష్ట్రప్రభుత్వ ఉన్నతాధికారి ద్వారా తెలియవచ్చింది.

హోస్పేట-గోవా ప్రాంతంలో ఉక్కుఫ్యాక్టరీ నిర్మాణం జరగవచ్చునని, అందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంకూడా చివరకు అంగీకరించవచ్చునని తెలుస్తున్నది. ప్రపంచబ్యాంకి ప్రతినిధివర్గంవారు కూడా హోస్పేట-గోవాప్రాంతంలోనే ఉక్కుఫ్యాక్టరీ నిర్మాణానికి అనుకూలంగా సిఫారసులు చేశారట. ఈ సంగతి తెలిసినందునే మద్రాసు ప్రభుత్వం కేంద్ర ఉక్కుశాఖమంత్రి శ్రీ సంజీవయ్యరెడ్డి ఉద్దేశిస్తున్న దక్షిణాది ముఖ్యమంత్రుల సమావేశంలో పాల్గొనదనికూడా అంటున్నారు.

అసలు విశాఖపట్టణంలో ఉక్కుఫ్యాక్టరీ నిర్మాణానికి కేంద్ర ఉక్కుశాఖామంత్రి అనుకూలంగాలేరట. ఇందుకు ఆ మంత్రి రెండు కారణాలు ఉదాహరించారట. ఒకటి ఈ కర్మాగారానికి కావలసిన "కోక్"ను ఆస్ట్రేలియా నుంచి దిగుమతి చేయడం, రెండు బాక్సయిట్‌ను కృష్ణాజిల్లా జగ్గయ్యపేటనుంచి దిగుమతిచేయడం. ఇందుకు ఖర్చులు ఎక్కువ అవుతాయి కనుక విశాఖలో ఉక్కు కర్మాగార నిర్మాణం లాభదాయకంకాదు.

ఈ వ్యతిరేక కారణాలకు ఈ ఉన్నతాధికారి సమాధానం చెబుతూ బాక్సయిట్ కృష్ణాజిల్లామీద కాల్యమీద రవాణాచేయడం, ఆస్ట్రేలియానుంచి సముద్రంమీద "కోక్" దిగుమతి "చౌక" అన్నారు. ఉదాహరణకు కాశ్మీర్‌నుంచి కలపదిగుమతికంటే బర్మానుంచి కలపరవాణా ఎలాచౌక్ ఇదీ అంటేనని అన్నారు.

హిందూస్థాన్ ఉక్కుకంపెనీ అధ్యక్షుడు విశాఖలో ఉక్కుకర్మాగార నిర్మాణావకాశాలను గురించి ఈ ఉన్నతాధికారి, చీఫ్ ఇంజనీరు, ఇతర అధికారి గట్టిగా వాదించినందువే, "నదీతీరంలో ఉక్కుకర్మాగారం ఆవశ్యకతమ" వివరించారు. వారి కృషివలనే తగినవసతులు విశాఖలో కర్మాగార నిర్మాణానికి అవకాశంకలదా లేదా అన్న పరిశీలనకు వీలు కలిగింది. అదికాక అనేక ఇతర కారణాలవల్ల, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం లోపాలవల్ల విశాఖలో ఉక్కు కర్మాగారం ఏర్పడదనేది రాష్ట్రప్రభుత్వానికి కూడా తెలుసునని అంటున్నారు. ఉదాహరణకు గోదావరిజిల్లాలను విశాఖకు సమీపంచేయడం, కేంద్రమంత్రి డాక్టర్ కె. ఎల్. రావుగారు ఇందుకు సూచన చేయకపూర్వమే విశాఖజిల్లా కలక్టరు రాష్ట్రప్రభుత్వానికి సూచించి వున్నారు.

కనకనే నాల్గవ ప్రణాళికింద విశాఖలో ఉక్కుకర్మాగార నిర్మాణం అనేది రాష్ట్రప్రభుత్వము త్వరితంగా విద్యుత్తు సప్లయికి, గోదావరి కాల్వల త్రవ్వకానికిచేసే ఏర్పాట్లపై ఆధారపడి వుంటుందంటన్నారు. అంతేకాదు జపాన్ సహాయంతో విశాఖ ఉక్కు కర్మాగార నిర్మాణానికి ప్రయత్నించమని రాష్ట్రప్రభుత్వము కేంద్రాన్ని గట్టిగా కోరవలసివుందని కూడా ఈ ఉన్నతాధికారి చెప్పారు. విశాఖలో ఉక్కు కర్మాగార నిర్మాణం జరిగేవరకు, జపాన్ వారు బలిదిళ్ళప్రాంతం ముడి ఇనుమును దిగుమతిచేసుకుంటూ వుండగలరన్నారు. విశాఖలో ఉక్కుఫ్యాక్టరీ నిర్మాణం కాకపోవడం విశాఖప్రాంతం పారిశ్రామికాభివృద్ధికి పెద్ద దెబ్బ అని ఇక్కడివారంతా భావిస్తున్నారు.

అణుబాంబు ఉత్పత్తి సూత్రాలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 14 : అణుబాంబు ఉత్పత్తికి సంబంధించిన సామాన్య సూత్రాలు భారత్‌కు బాగా తెలుసునని, అయితే భారత్ విపరమైన విషయ పరిజ్ఞానాన్ని సంపాదించలేదని, భారతు ఈ విషయమై కృషి చేయక పోవటమే అందుకు కారణమని ప్రధాని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి నేడు లోక్‌సభలో ఒకరి ప్రశ్నకు సమాధానంగా తెలియచేశారు.

విపరమైన విషయ పరిజ్ఞానాన్ని సంపాదించటానికి సుమారు ఏడాది పడుతుందని ప్రధాని తెల్పారు. అణుబాంబు ఉత్పత్తికి ప్లూటోనియం కాని యురేనియంకాని అవసరమని, ప్లూటోనియం భారత్‌లో ఉత్పత్తి చేయబడుతున్నదని ఆయన చెప్పారు.

సింకియాంగ్ చరిత్ర

గాంగ్టోక్, సెప్టెంబరు 15: సింకియాంగ్ కరిత్రమత రష్యా వక్రపరుస్తున్నట్లు చైనా కమ్యూనిస్టులు ఆరోపిస్తున్నారు. ఆరష్ట్రం కరిత్రకు దురర్థాలు చెబుతూ రష్యా ప్రభుత్వం ప్రజలమ్ద రెచ్చకొడుతున్నట్లుగూడా చైనా ఆరోపిస్తున్నది.



విదేశీ వ్యవహారాలశాఖమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ ఇటీవల సింహళంలో సుహృద్భావ పర్యటన జరపడానికి వెళ్ళినప్పుడు కొలంబోలో ప్రధాని శ్రీమతి సిరిమావో బండారనాయకేతో మంతనాలు కొనసాగిస్తున్నదృశ్యం.

ఆర్మీనియాతో భారత్ సన్నిహిత సంబంధాలు

రాష్ట్రపతి రాధాకృష్ణన్ ప్రశంస : యెరెవాన్‌లో ఉత్సాహభరితమైన స్వాగతం

యెరెవాన్, సెప్టెంబరు 15 : ఆర్మీనియాతో భారతదేశానికి పూర్వం సన్నిహిత సంబంధాలు వుండేవనీ, ఉభయదేశాల ప్రజలకు రూపురేఖలలోకూడా పోలికలు వున్నవనీ, ఇక్కడికి రావటం తమకు సంతోషంగా వున్నదనీ భారత రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ అన్నారు.

మద్రాసులో ఆర్మీనియన్‌పీఠి చర్చి, కలకత్తాలో ఆర్మీనియన్‌చర్చి ఇప్పటికే వుండటాన్నికూడా శ్రీ రాధాకృష్ణన్ ఈ సన్నిహిత్యానికి నిదర్శనంగా పేర్కొన్నారు.

శ్రీ రాధాకృష్ణన్ సవరివారంగా లెనిన్‌గ్రాడ్‌నుంచి ఇక్కడికి నిన్న మధ్యాహ్నం విచ్చేశారు. వారు వచ్చినట్లుగానే ఇక్కడ నిన్న, భారతదేశంలో వేసవికాలంపలె, ఎండకాసింది.

విమానాశ్రయంవద్ద ప్రభుత్వాధికారులు వేనవేలుప్రజా భారత రాష్ట్రపతికి ఘనమైన స్వాగతం చెప్పారు. 'జైహింద్' నినాదాలతో భూనభోంతరాలు ప్రతిధ్వనించాయి. విమానాశ్రయావరణం రాష్ట్రపతి రాధాకృష్ణన్, అధ్యక్షుడు మికోయాన్, ప్రధాని కృశ్చేవ్‌ల పటాలతోనూ, ఉభయదేశాల పతాకాలతోనూ అలంకృతమయింది.

రాష్ట్రపతి రాధాకృష్ణన్ గౌరవవందనం స్వీకరించనమీదట వేచివున్న జనం చేరువకు వెళ్ళి వారి అభివాదాలకు ప్రతిగా నమస్కారం చేశారు. అటుపైన టూపులేనికారులో నగరానికి బయలుదేరారు. ఆ బయలుదేరేముందు అర్మీనియన్ల ప్రాచీనాచారం ప్రకారం రోడ్డుప్రక్కన ఒక మేక బలివేయబడింది. దారిపొడవునా జనం ఉభయదేశాల పతాకాలు పుచ్చుకొని నిలబడి, రాష్ట్రపతిని చూసి జయజయధ్వానాలు చేశారు.

ఆర్మీనియా రిపబ్లిక్కు అధ్యక్షుడు రాష్ట్రపతికి సుస్వాగతం చెబుతూ, భారతనాయకులు ఈ దేశానికి రావటం ఇక్కడ ప్రజలకు ఎల్లప్పుడూ సంతోషదాయకమన్నారు.

సరిహద్దులలో శాశ్వతంగా రాడార్ ఏర్పాట్లకు అమెరికా సహాయం

వచ్చేఏటితో పనిపూర్తి: హైదరాబాద్‌లో రష్యా సహకారంతో చోదితాస్త్రాల ఉత్పత్తికి పూనిక

న్యూఢిల్లీ, సెప్టెంబరు 15 :

భారత్ సరిహద్దులమీదకు వచ్చే శత్రువిమానాలను పసిగట్టేందుకువీలుగా, ఆ సరిహద్దులలో రాడార్ తెర ఏర్పాటు పథకాన్ని అమెరికా కొనసాగించడానికి పూనిక వహించి పని చేస్తున్నది. ఈ విషయమై ఉభయదేశాలమధ్యను ఒప్పందం దాదాపుగా కుదిరినట్లు, ఇప్పుడువున్న తాత్కాలికపు రాడార్ ఏర్పాట్లస్థానే శాశ్వతపు ఏర్పాట్లు చెయ్యడానికి అమెరికా అంగీకరించినట్లు తెలుస్తున్నది.

ఇప్పుడు అందుతున్న వార్తలనుబట్టి ఈ శాశ్వతపు ఏర్పాట్లు వచ్చేఏటికి పూర్తి కాగలవని, అలాగా భారత్ నిపుణులకు ఇందులో శిక్షణఇవ్వడం మొదలైన కార్యక్రమాలు పూర్తి చేయబడగలవని తెలుస్తున్నది.

అమెరికానుంచి విమానాలను సంపాయించడం విషయంలో ఏర్పడ్డ చిక్కులకు, ఈ రాడార్ పథకానికి ఏమీ సంబంధం లేదనిగూడా తెలియవస్తున్నది.

పోతే ఈ రాడార్ ఏర్పాట్లద్వారా ఉపయోగింపబడే చోదితాస్త్ర ప్రక్రియ సంబంధమైన యంత్రాంగం అంతా రష్యానుంచి వస్తుంది. శ్రీ చవన్ రష్యాలో ఇందుకు సంబంధించిన ఒప్పందాన్ని కుదుర్చుకు వచ్చినట్లు తెలుస్తున్నది.

హైదరాబాదులోని ఎలక్ట్రానిక్స్ కర్మాగారంలో రష్యనులు ఆకాశంలో ఉపయోగించే చోదితాస్త్రాలను ఉత్పత్తి చేస్తారు. కీలక ప్రాంతాల సంరక్షణకు భూమి నుంచి ప్రయోగించే చోదితాస్త్ర వలయం శక్తివంతంగా సన్నద్ధం చేయబడుతుంది.

చోదితాస్త్ర ప్రయోగంలో, నిర్మాణంలో భారతీయులకు రష్యా అప్పుడే శిక్షణ ఇస్తున్నది. అయితే భూమినుంచి ప్రయోగించే అస్త్రాల ఉత్పత్తికి మాత్రం సహాయంచేసేదిలేదని రష్యా అంటున్నది. ప్రస్తుతపు ఆర్థిక పరిస్థితిలో భారతదేశం వీటిని ఉత్పత్తి చేసుకోడానికి దిగడం భారంకాగలదని రష్యన్లు అంటున్నారు.

రస్క్ వ్యాఖ్యానం

ఇది ఇట్లావుండగా అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ రస్క్ నిన్నపత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, భారతదేశానికి రష్యా, అమెరికాలు సైనికసహాయాన్ని సమకూరుస్తూ వుండటాన్నిగూడా వ్యాఖ్యానిస్తూ "ఈ సహాయం ఇట్లా జరగడం ఎంతమాత్రము యాదృచ్ఛికముకాదు" అని విశదంచేశారు.

ఆయన ఇంకా ఇట్లా అన్నారు : "భారతదేశానికి రష్యా అమెరికాలు అయుధాదిక సహాయం ఇవ్వడంలో వాగ్దానాలు చెయ్యడం యాదృచ్ఛికం ఎంతమాత్రంకాదు. 1962 లో చైనా దండయాత్రమూలంగా ఏర్పడిన పరిస్థితిలో భారతదేశం తన సైన్యాబలాన్ని శక్తిసామర్థ్యాలను పెంపొందించుకొనడానికి విశ్వయించుకున్నది. ఇందుకోసం రష్యా, అమెరికానుగూడా సహాయం చేయవలసిందిగా కోరింది. ఈ రెండుదేశాలు ఆ హామీయాన్ని సమకూరుస్తున్నాయి. (వాషిన్-పి.టి.ఐ.)

రాజ్యసభనుంచి నాగిరెడ్డిరాజీనామా

పార్లమెంటరీబోర్డు అనుమతి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 15: రాజ్యసభ నుంచి శ్రీ జే. వీ. నాగిరెడ్డి రాజీనామా ఇవ్వడానికి కాంగ్రెస్ పార్లమెంటరీబోర్డు అనుమతి ఇచ్చినట్లు తెలుస్తున్నది.

కేంద్ర ఉక్కుగనుల మంత్రి శ్రీ సంజీవ రెడ్డి రాజ్యసభకు జరిగే ఉప ఎన్నికకు పోటీ చేస్తారు.

కాశ్మీరుపట్లు భారత వైఖరిలో మార్పులేదు: స్వరణ్ సింగ్

న్యూఢిల్లీ, సెప్టెంబరు 15: పేరు, పలుకుబడిగల కొందరు వ్యక్తులు ప్రభుత్వ వైఖరికి భిన్నమయిన అభిప్రాయాన్ని వ్యక్తం చేసినంతమాత్రాన, కాశ్మీరు భారత అంతర్భాగమన్న భారతప్రభుత్వ నిశ్చితాభిప్రాయం మారబోదని విదేశాంగమంత్రి సర్దార్ శ్రీ స్వరణ్ సింగ్ నేడు రాజ్యసభలో సభ్యుల ప్రశ్నల పరంపరకు సమాధానంగా చెప్పారు.

"అట్టి అభిప్రాయాలు వ్యక్తం చేసినందువలన మేము ఆందోళన చెందడం జరగదు. శ్రీ జయప్రకాశ్‌వంటి ప్రముఖ వాయకులు భారత-పాకిస్తాన్ సమ్యలను కోరుతున్నారు. అది మేమూ వాంఛిస్తూనే వున్నాం. రెండు పెద్ద సార్వభౌమదేశాలమధ్య సత్సంబంధాలు వుండవలసిందే. దానిని త్రోసిపుచ్చరాదు. ఆ లక్ష్యసాధనకే మనం కృషి చేయాలి."

కాశ్మీరు ప్రతిపత్తి పై శ్రీ జయప్రకాశ్, షేక్‌అబ్దుల్లా, వంటివారు చేసిన ప్రసంగాల దృష్ట్యా సభ్యులు ప్రశ్నలు వేశారు.

కైరోసభకు సింహళ ప్రతినిధివర్గం

సిరిమావో నాయకత్వం

కొలంబో, సెప్టెంబరు 14: కైరో విలంధదేశాల సమావేశానికి హాజరయ్యే సింహళ ప్రతినిధివర్గానికి సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో బండారు నాయకే నాయకత్వం వహిస్తారు.

అక్టోబరు 1 వ తేదీన జరిగే విదేశాంగ మంత్రుల సభలోకూడా ఆమె పాల్గొంటారు.

సింహళ ప్రతినిధివర్గంలో ఎవరెవరు ఉండదీ ఇంకా ప్రకటింపబడలేదు.

మద్రాస్, సెప్టెంబరు 15: గోవిందస్వామి నాయకన్‌పీఠిలో జరిగిన ప్రేలుడు ప్రమాదానికి గురయ్యి నష్టపడినవారికి నిధ్దేవా కొంత పరిహారంఇచ్చే విషయం ఆలోచనలో వున్నట్లు ఆరోగ్యశాఖమంత్రి శ్రీమతి జోతివెంకటాచలం నేడు చెప్పారు.

నాగార్జునసాగర్ క్రింద :

6 లక్షల ఎకరాల సాగుకు ఏర్పాట్లు

ఉన్నతస్థాయి సమావేశంలో ముఖ్యమంత్రి పరిశీలన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాదు, సెప్టెంబరు 15 :

1966 జులైనాటికి నాగార్జునసాగర్ ప్రాజక్టుక్రింద 5 లక్షల 79 వేల యకరాల సాగుకు నీరు ఇవ్వడానికి తీసుకోవలసిన చర్యలుగూర్చి ముఖ్యమంత్రి శ్రీకాసు బ్రహ్మానందరెడ్డి అధ్యక్షతను సచివాలయంలో నిన్న సాయంత్రం రెండుగంటల సేపు ఉన్నతస్థాయి సమావేశము జరిగింది.

ఈ సమావేశానికి పబ్లిక్‌వర్క్సుమంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి, రెవిన్యూమంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి, వ్యవసాయ మంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి, పి. డబ్ల్యు. డి, అదనపు కార్యదర్శి శ్రీ జి. వి. నరసింహారావు, రెవిన్యూబోర్డు మొదటి సభ్యుడు శ్రీ యం. టి. రాజు, రెవిన్యూకార్యదర్శి శ్రీ పి. శేషగిరిరావు, వ్యవసాయ కార్యదర్శి శ్రీ సాంబమూర్తి, చీఫ్ ఇంజినీరు శ్రీ తంబుసుల్లారెడ్డి, సహకార రిజిస్ట్రారు శ్రీ యం. పి. కరియప్ప, కేంద్ర భూమితవభాగ్యాంకు అధ్యక్షుడు శ్రీ కాసు వెంగళరెడ్డి ప్రభృతులు హాజరైనారు.

కేంద్రము ఇచ్చే 13 కోట్ల రూపాయలు సద్వినియోగం రైతులకు శీఘ్రంగా వీరు అందటానికి వీలుగా ఏవిధమైన చర్యలు తీసుకోవాలో ఆలోచించారు. ప్రభుత్వము అదనముగా ఒక మూవరింగ్ ఇంజినీరును 170 సూపర్‌వైజర్లను ఇతర సిబ్బందిని నియమిస్తుంది. భూమి సేకరణకు, బుల్‌డోజర్లు, ట్రాక్టర్లు కొనడానికి రైతులకు సహకార పద్ధతిలో అందజేయడానికి చర్యలు తీసుకుంటుంది. పైనెల పి. డబ్ల్యు. డి. మంత్రి శ్రీ సుబ్బారెడ్డి ఇందుకు సంబంధించిన ఉన్నతాధికారులను సమావేశపరచి చర్యలు తీసుకుంటారు. ప్రతి నెలా పి. డబ్ల్యు. డి. మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ఇందుకు సంబంధించిన ఉన్నతాధికారుల సమావేశము జరిపి జరిగినదనిని సమీక్షించేందుకు మరుకుగాను, సమయానుసరి జరిగేందుకు చర్యలు తీసుకుంటూ వుంటారు.

శ్రీశైలం ప్రాజక్టు సాంకేతిక సలహామండలి

శ్రీశైలం ప్రాజక్టు సాంకేతిక సలహా మండలివారు సెప్టెంబరు 19, 20 తేదీలలో శ్రీశైలంలో సమావేశమై శ్రీశైలం ప్రాజక్టు నిర్మాణానికి సంబంధించిన అంచనాలు, నక్షాలకులు, కార్యక్రమ పరిశీలనచేసి రాష్ట్ర ప్రభుత్వానికి సలహాలు ఇస్తారు. కేంద్ర జల విద్యుత్‌మండలి చైర్మన్ శ్రీ చోప్రా ఈ మండలికి అధ్యక్షులుగా వుంటారు. శ్రీ యల్. వెంకటకృష్ణయ్యర్ శ్రీ ఉ. ఆనందరావు (మద్రాస్) శ్రీ ఎ. కె. చార్ (చంబల్ ప్రాజక్టు చీఫ్ ఇంజినీరు, రాజస్థాన్) శ్రీ పార్థసారథి డి. వి. సి. ప్రాజక్టు చీఫ్ ఇంజినీరు, శ్రీ రజనవాడన్ (కేరళ జల విద్యుత్ ప్రాజక్టుల చీఫ్ ఇంజినీరు) ప్రభృతులు 18 న ఇక్కడికివచ్చి ఇక్కడనుండి 19 ఉదయం బయలుదేరి సాయంత్రానికి శ్రీశైలం చేరుతారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున పి. డబ్ల్యు. డి. అదనపు కార్యదర్శి శ్రీ జి. వి. నరసింహారావు, శ్రీశైలం చీఫ్ ఇంజినీరు శ్రీ యం. ఎ. రహమాన్ ప్రభృతులు హాజరు అవుతారు.

నేషనల్ ట్రాన్‌సిస్టర్
రూ. 68/- తు మాత్రమే !

అన్ని ట్రాన్‌సిస్టర్లు జపాన్‌లో తయారు కాబడినవి. శక్తివంతమైన రిసెప్షన్. 2 సంలు గ్యారంటీ కలదు. పెద్ద రేడియోవలె ధ్వనించును. మరియు నడుస్తూకూడా సంగీతము వినుటకు వీలుగా పోల్డరు స్ట్రాపుతో పంపబడును. వినుటకు పూర్తిస్థితిలో పంపబడును. వీఆర్డరు నేడే ఇంగ్లీషులో పంపండి.
VERMA & CO., (A.P.M.), Post Box No. 1222, Delhi-6



బెంగాల్
లాంపు ఎక్కువ కాంతివంతమైనది
ఎక్కువ కాలం మన్నుతుంది
ఆంధ్రప్రదేశ్‌కు సోల్ ఏజెంట్లు :
జి. ఎ. పరశురాం అండ్ కంపెనీ,
లింక్ రోడ్డు, హైదరాబాద్ (అం. ప్ర.)
తూర్పు మరియు ఎక్కువ గోదావరి, కృష్ణా & గుంటూరుజిల్లాలకు చీఫ్ స్టాకిస్టులు :
మెసర్స్. స్టాండర్డు ఎలెక్ట్రిక్ కో, పార్కురోడ్డు, విజయవాడ.
—CHARI



ప్రత్యేకతతో చేయువారు :
గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్. బొంబాయి - 56
భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో పెద్ద స్వదేశీయ సంస్థ.
GT. (P) 633TL Greens' Advtg.

ప్రెస్‌కౌన్సిల్ ఛైర్మన్‌ను ప్రభుత్వమే నియమించాలి

రాజ్యసభలో సూచన : భారత ప్రధాన న్యాయమూర్తిపదవిని తగాదాలకు అతీతంగా వుంచాలి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 14 : ప్రెస్ కౌన్సిల్ బిల్లుపై రాజ్యసభలో నేడు జరిగిన చర్చలో కౌన్సిల్ అధ్యక్షుని ప్రభుత్వమే నియమించాలని, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి ఈ బాధ్యత ఇవ్వడం తగదని శ్రీ సఫియుల్ హసన్ (కాం) సూచించారు. న్యాయమూర్తి పదవిని తగాదాలకు అతీతంగా ఉంచాలని కోరారు. కౌన్సిల్‌లో వర్కింగ్ జర్నలిస్టుల, పత్రికాధిపతుల ప్రతినిధులను హాజరు సంఘాలే ఎన్నుకునే అవకాశ మివ్వాలన్నారు.

శ్రీ ఎ. ఆర్. వాడియా (నామి) మాట్లాడుతూ భారత ప్రధాన న్యాయమూర్తితో సహా ముగ్గురుగల ఒక సంఘం ఈ చెయిర్మన్ నియామకం జరిపించేట్లు చూడాలని కోరారు. జర్నలిజంలో సరయిన విద్యాబోధ, శిక్షణ విషయం విశ్వ విద్యాలయాలకే వదలాలని సూచించారు. శ్రీ ఎస్. ఎం. అన్వర్(కాం) కుల మత ఉద్రేకాలు రెచ్చగొట్టే జర్నలిస్టులను తీవ్రంగా శిక్షించాలని కోరారు. శ్రీ ఎం. రత్నస్వామి (స్వ. పా.) ఇంగ్లండ్‌లోవలె ఇక్కడ కూడా ఈ కౌన్సిల్ స్వచ్ఛందమయిన, స్వయం పాలనాధికారంగల సంస్థగా వ్యవహరించగలగాలని చెప్పారు. చిన్న పత్రికలకు కావలసిన న్యూస్‌ప్రింటు సప్లయి చేయాలని కోరారు. కుమారి శాంతావశిష్ఠ (కాం) పత్రికలలోను, పత్రికా నిలేఖరులలోను, వ్యవహరించేందుకు ఈ కౌన్సిల్‌కు న్యాయబద్ధత అధికారాలుండాలన్నారు. పత్రికలకు న్యూస్‌ప్రింటు, ప్రకటనలు, పంపు చేసేటి కూడా కౌన్సిల్‌కే వప్పగించాలని శ్రీ డి. తెంగారి (జ. సం.) సూచించారు. ఈ బిల్లు పత్రికలను పత్రికా రచయితలను సెన్సార్ చేయుటకే ఉద్దేశించబడినట్లు భావిస్తున్నామని, కనుక కౌన్సిల్ స్థాపనకు అవసరం లేదని అన్నారు.

పత్రికా రచయితలను తీవ్రస్థాయిలో విమర్శిస్తూ కుమారి శాంతావశిష్ఠ (కాం) చేసిన ఒక వ్యాఖ్యను రికార్డులనుంచి తొలగించవలసిందిగా రాజ్యసభ ఉపాధ్యక్షులు శ్రీ అక్బర్ అలీఖాన్ నేడు ఆదేశించారు. ఎప్పుడూ ఎంతో జాగ్రత్తగా, నిగ్రహంతో మాట్లాడే కుమారి శాంతావశిష్ఠ ఇలా ఇలా వ్యాఖ్యానించడం చాలా దురదృష్టకరమని అన్నారు. ఆమె చేసిన విమర్శకు సభలో వివిధ పక్షాలవారు తీవ్ర నిరసన తెలిపారు. ఆ సమయంలో ఆమె సభలోలేదు.

రాజమండ్రిలో గణపతి నవరాత్రి ఉత్సవాలు

ఎగ్జిబిషన్‌కు మంత్రి చెన్నారెడ్డి ప్రారంభోత్సవం

రాజమండ్రి, సెప్టెంబర్ 10 : రాజమండ్రిలో - ఆళ్ళపల్లిలో 1914 నుంచీ జరుపబడుతూవున్న - గణపతి నవరాత్రుత్సవాలు, స్వర్ణోత్సవ సందర్భంలో యీ ఏడు భారీగా ఏర్పాటుచేయబడ్డాయి. నిర్వాహకులు శ్రీ ఆళ్ళ నాగరాజు మూడుతరాలుగా నిర్వహించబడుతూవున్న యీ వుత్సవాల చరిత్ర సమీక్షించి - 300 మంది యువకులు అపార్థులూ శ్రమించి విజయవంతంగా నిర్వహించేందుకు తనకు తోడ్పడుతున్నారని తెల్పారు.

ఈ సంవత్సరం 110 దుకాణాలతో పారిశ్రామికప్రదర్శన ఏర్పాటు చేయబడింది. ఆర్థికమంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి యీ ప్రదర్శనకు, నిన్నసాయంత్రం శ్రీ మంతెన వెంకటసూర్య సుబ్బరాజు అధ్యక్షతను జరిగిన సభలో - ప్రారంభోత్సవం జరిపారు. శ్రీ పోతాబత్తుల వెంకట్రావు స్వాగతం చెప్పారు. ఇటువంటి భక్తివారక ఉత్సవాలకు ఆకర్షించబడే వేలాది ప్రజలకు నాటకప్రదర్శనలతో వైజ్ఞానికబోధ - పరిశ్రమల ప్రదర్శనతో అభివృద్ధికార్యక్రమాల పట్ల ఆకాంక్ష కలిగిస్తూవున్నందుకు నిర్వాహకుల నభినందించారు.

మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి ప్రసంగిస్తూ -గోదావరిబిల్లాలు ధనవంతమైనవనే ఖ్యాతి కంటె-వైజ్ఞానిక కేంద్రాలనే ఖ్యాతి నార్జించ మన్నారు. పూనా గణపతి ఉత్సవాలు జాతీయతను ఎట్లు ప్రేరేపించిందీ స్మరించారు. నాటక ప్రదర్శనలు అభిలషణీయమూ సంఘానికవసరమూ నన్నారు. ప్రజలు కుటీర పరిశ్రమల వైపుకు దృష్టి మళ్లించాలన్నారు. పారిశ్రామిక వస్తువుల అమ్మకానికి-త్వరలో విజయవాడలో పెద్ద ఎంపోరియం ప్రభుత్వం ఏర్పాటు చేయనున్నదని వెల్లడించారు. రాజమండ్రిలో కూడా అట్టి ఎంపోరియం నిర్మాణానికి మంచికూడలిలో స్థలం చూపించమన్నారు. పేపరుమిల్లు వ్యక్తి స్వామ్యరంగానికి వప్పగించుటకు వ్యతిరేకించినవారు తప్పు దృక్పథంతో-స్వార్థంతో అట్లు చేశారని విమర్శించారు.

శ్రీమతి అద్దేపల్లి వివేకానందదేవి గణపతి పూజ హైందవధర్మం-సంస్కృతిలో ప్రధమగణ్యమన్నారు. సామూహిక ప్రయోజనంగా జరిగించే యీ నిర్వహణ ప్రశంసాపాత్రమన్నారు.

రాత్రి 10 గం.కు కురుక్షేత్ర నాటకానికి శ్రీ రాజా వత్సవాయకృష్ణంరాజు బహద్దరు అధ్యక్షతను, డాక్టర్ చెన్నారెడ్డి ప్రారంభం జరిపారు.

శ్రీ వేమన సూర్యారావు వందనములర్పించారు.

మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి స్థానిక రోటరీక్లబ్బు సమావేశంలో ప్రసంగిస్తూ, పేపరుమిల్లు వ్యక్తిస్వామికరణంలోపురోగమింపజేస్తూవున్న పోమానీ కంపెనీవారి సభినందించారు. వ్యక్తిస్వామికరణానికి వప్పగించుటను వ్యతిరేకించినవారిని విమర్శించారు.

రోటరీ అధ్యక్షులు శ్రీ వి. ఎల్. ఎన్. వెంకట్రామయ్య అధ్యక్షతవహించారు. తమ జన్మదినోత్సవ సందర్భంలో శ్రీ వెంకట్రామయ్య రు 200 లూ, శ్రీ గాదె శేషగిరిరావు రు 33 లూ, శ్రీ పోతా ప్రగడ సూర్యనారాయణ రు 25 లూ, క్లబ్బుకు బహూకరించారు.

రాజా సైకిల్ యిండస్ట్రీస్ యజమాని-యింజనీరు శ్రీ మారిన మునీశ్వరరావు (రోటరీ సభ్యులు) మంత్రి గౌరవార్థం విందుచేశారు. నగరంలో యీ రోజున అతిథులుగావున్న శ్రీ సోమాని, శ్రీ వ్యాప్ ప్రభృతి బొంబాయి, రాజస్థాన్ విజయనగరం ప్రముఖులు యీ విందులో పాల్గొన్నారు.

శ్రీ తంగిరాల రామశేషు వందన సమర్పణ చేశారు. మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి మధ్యాహ్నం ఆంధ్రప్రదేశ్ పేపర్ మిల్లు - రాజా సైకిల్ ఫ్యాక్టరీ - రాయల్ మెటల్‌పర్క్స్ సందర్శించారు. (స్వ. వి.)

పాలసరఫరా అధికం చేయడానికి ఏర్పాట్లు

మద్రాస్, సెప్టెంబర్ 14: మాధవరమ పాల పథకముక్రింద మద్రాస్ నగరవాసులకు పాలను అధికముగా సరఫరాచేయుటకు చర్యలు తీసుకుంటున్నారు. భవన ప్రాంతములుండి ఎక్కువ పాలను దిగుమతి చేయుటకు వీలుగా తేనాంపేటనుండి ఒక సెకండరీ జేషన్ యంత్రాగారమును ఈరోడ్‌కు తరలిస్తున్నారు. దానిని ఆమర్చినప్పుడు మద్రాస్ నగరానికి వెయ్యిమీటర్లు బదులు 3 వేల లీటర్ల పాలను దిగుమతి చేయవచ్చును. ఇతోధిక మాదవరం కాలనీలో పశువులను 4 వేలనుండి 6 వేలకు హెచ్చించడంవారు,

టూరిస్టు బస్సుకు ప్రమాదం; ఇద్దరి మరణం

సేలం, సెప్టెంబరు 14: తిరువన్నామలైరోడ్డులో ఇక్కడికి 14 మైళ్లదూరములోవి కుప్పబూరిదగ్గర బస్సుకు ప్రమాదము సంభవించి ఇద్దరు మరణించారు. 28 మంది గాయపడ్డారు. పలని దర్శించిన తిరువాతంబూరునుంచి సేలంమీదుగా 40 మంది యాత్రికులున్న బస్సు వంతెనను కొట్టుకొన్నందున పెరియస్వామి (40) వెంటనే మరణించాడు. దినకరన్ (30) సేలం ఆస్పత్రిలో చనిపోయాడు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంటు
(ప్రాజెక్టుల విభాగము)
శ్రీశైలము ప్రాజెక్టు
నోటిఫికేషన్

టెండరు నోటీసు నెం. 3A/64-65

పనిపేరు :- శ్రీశైలంవద్ద కృష్ణానదికి అడ్డముగా డాము కట్టుట :

పై పనికిగాను సీలుచేసిన టెండర్లు తీసికొనుటకు ఆఖరు తేది 20-10-1964 సాయంత్రము 4 గంటలవరకు పాడిగించబడినది.

(సం) జె. రాజారావు,
సూపరింటెండింగ్ ఇంజనీరు.

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయ చిహ్నం నమూనా చిత్రానికి బహుమతి రూ. 500

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయ చిహ్నానికి నలుపు - తెలుపులో నమూనా చిత్రాలు కోరబడుతున్నవి. చిత్రం ఈ వ్యవసాయ విశ్వవిద్యాలయ ఆశయాలను వ్యక్తం చేసేదిగా వుండాలి. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గ్రామీణ ప్రజలకు వ్యవసాయ శాస్త్రంలో విద్యాబోధన సమకూర్చడం, వ్యవసాయంలోనూ, వ్యవసాయోత్పత్తిలోను పరిశోధన క్షేత్రం, విస్తరణ కార్యక్రమాలను పెంపొందించడం అన్నవి యీ విశ్వవిద్యాలయ ఆశయాలలో ప్రధానమైనవి. విశ్వవిద్యాలయంలో గల అధ్యయనాంశాలు :

(ఎ) వ్యవసాయం (బి) పశువైద్యశాస్త్రం (సి) వ్యవసాయ ఇంజనీరింగు, టెక్నాలజీ (డి) గృహ విజ్ఞాన శాస్త్రం (ఇ) పారివిక విజ్ఞాన శాస్త్రాలు, హ్యూమానిటిస్ (ఎఫ్) పౌష్టిక గ్రాడ్యుయేటు అధ్యయనాంశాలు.

చిత్రాలను ఈ దిగువ తెలిపినవారికి 1964 అక్టోబరు 10 వ తేదీన గాని, అంతకు ముందుగా గాని పంపుకోవాలి. ఎన్నిక చేసిన చిత్రానికి రూ. 500/- ల నగదు బహుమతి ఇవ్వబడుతుంది.

రిజిస్ట్రారు,
ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విద్యాలయం (క్యాంపు కార్యాలయం),
దిల్‌కుష, హైదరాబాదు-4.

ఢాక్కా విమానాశ్రయం అభివృద్ధి సమస్య

అమెరికా సహాయ నిరాకరణపై కలహం

కరాచీ, సెప్టెంబర్ 13. పాకిస్తాన్, చైనాలో విమానయాన ఒప్పందం కుదుర్చుకున్నందుకు "ప్రతీకారంగా" ఢాక్కా విమానాశ్రయం అభివృద్ధికోసం పాకిస్తాన్‌కు తాను వాగ్దానంచేసిన సహాయాన్ని అమెరికా ఉపసంహరించిందా?

ఈ విషయమై ఇప్పుడు ఉభయప్రభుత్వాల ప్రతినిధులమధ్య సమాలోచనలు నడుస్తోంది. ఇందుకు సంబంధించిన సమాచారం ఇక్కడ పత్రికలలో ప్రముఖంగా ప్రచురితమవుతోంది.

అమెరికా అంతర్జాతీయ సహాయసంస్థ పాకిస్తాన్ విభాగం డిప్యూటీ డైరెక్టర్ శ్రీ మాథిస్ జె. విలియమ్స్ ఒక ప్రకటన చేసిన దరిమిలా ఈ వివాదం ప్రారంభమైంది.

ఢాక్కా విమానాశ్రయం అభివృద్ధివిషయంలో సహాయం కోరుతూ తాను చేసిన అభ్యర్థనను పాకిస్తాన్ తనకుతానై ఉపసంహరించుకున్నదనీ, దాని అమెరికా తిరస్కరించలేదనీ శ్రీ విలియమ్స్ గురువారంనాడు ఇక్కడ అన్నారు.

ఈ ప్రకటన "కేవలం పొరపాటు" అని పాకిస్తాన్ ప్రభుత్వ ప్రతినిధి ఒకరు అభివర్ణించారు.

పాకిస్తాన్ ఏదశలోనూ తన అభ్యర్థనను ఉపసంహరించుకోలేదని ఆయన తెల్పారు.

అమెరికా సహాయం లభించదని తెలుసుకున్నమీదట అవశ్యం అమలుకై పెట్టబడి సంపాదించటానికి ఇతరత్రా ప్రయత్నించాలని పాకిస్తాన్ ప్రభుత్వం నిశ్చయించిందన్నారు.

భారత-పాక్ పత్రికల సంప్రదింపుల సంఘం

సమావేశ పరచేందుకు చర్యలు: ఎ. ఐ. ఎన్. ఇ. సి. సూచన

అహ్మదాబాదు, సెప్టెంబర్ 13 : "భారత - పాకిస్తాన్‌దేశాలమధ్య వరస్పరావగాహన అభివృద్ధిపరచేందుకు ఇప్పుడు కొత్తగా ప్రయత్నాలు జరుగుతూండటం దృష్ట్యా" ఉభయదేశాల పత్రికలసమష్టి సంప్రదింపుల సంఘాన్ని సమావేశపరచేందుకు చర్యలు తీసుకోవాలని అఖిలభారత పత్రికాసంపాదకుల మహాసభతాలూకు స్థాయీ సంఘం సూచించింది.

ఈ సంఘం ఇక్కడ రెండు రోజులపాటు సమావేశమైన అనంతరం నేడు విడుదలచేసిన పత్రికాప్రకటన ఈ సంగతి తెల్పింది.

రాజ్యసభలో ప్రవేశపెట్టబడిన ప్రెస్ కౌన్సిల్ బిల్లుపై సమష్టి పరిశీలకసంఘానికి అఖిలభారత పత్రికాసంపాదకుల మహాసభ అభిప్రాయాలను నివేదించేందుకు ఈ సమావేశం శ్రీ దుర్గాదాస్ నాయకత్వాన ఒక సంఘాన్ని నియమించింది.

చిన్న వార్తాపత్రికల స్థితిగతులను పరిశీలించేందుకు ప్రభుత్వం ఒక విచారణ సంఘాన్ని నియమించినందుకు స్థాయీ సంఘంనంతృప్తి వెల్లడించింది. ఈవిచారణ సంఘానికి అవసరమైన సహకారం లభించజేయవలసిందిగా, సంఘసంభ్యులకు సిఫార్సు చేసింది.

విచారణ సంఘానికి సమర్పించే విమిత్తం ఒక నివేదిక తయారు చేయడానికి శ్రీ ఎ. బి. నాయర్ సమావేశకర్తగా సమావేశం ఒక సంఘాన్ని నియమించింది.

ఈ సంఘంలో శ్రీయుతులు ఎ.జి.పి.యోరీ, డి. పి. చౌదరీ, రాజేంద్రగుప్త, కె. హెచ్. పాటిల్, ప్రేమ్ జియాజీ, మానెక్‌లాల్ హెచ్. షా సభ్యులుగా ఉంటారు.

"జనసేవక్" ముఖ్య సంపాదకుడు శ్రీ సి. కె. భట్టాచార్య సమావేశానికి అధ్యక్షత వహించారు.

కాంగో మధ్య ప్రాచ్య ప్రాంతాలలో ఖర్చులు

సమితికి తనవాటా చెల్లింపుకు రష్యా తిరస్కృతి

ఐక్యరాజ్యసమితి, సెప్టెంబరు 12 :— కాంగోలోను, మధ్య ప్రాచ్యంలో శాంతి కృషికి సమితికి అయిన ఖర్చులలో తనవంతు భాగాన్ని చెల్లించడానికి రష్యా పూర్తిగా తిరస్కరించింది.

ఈ చర్యలు అక్రమమైనవి గనుక తాను ఆ ఖర్చులను భరించవలసిన అవసరంలేదని నిన్న రష్యా సమితికి తెలియపరచింది.

ఇట్లా డబ్బు చెల్లించిన రాజ్యాలకు ఓటింగ్ హక్కు లొసంగే ఏర్పాటుతో సమితి ప్రణాళికలో వున్న అతికరణం (అధికరణం 19) ఈ సందర్భానికి వర్తించదని గూడా రష్యా వివరం చేసింది.

ప్రపంచ వాణిజ్య మహాసభ ప్రత్యేక మధ్యవర్తి సంఘం

ఐక్యరాజ్య సమితి, సెప్టెంబర్ 12 : ప్రపంచ వాణిజ్య మహాసభ ఏర్పాటు చేయవలసిందిగా తన్ను కోరిన ప్రత్యేక మధ్యవర్తి సంఘంలో శ్రీ సి. ఎం. జోషీని సభ్యుడుగా సమితి కార్యదర్శి నియమించినట్లు తెలుస్తున్నది.

ఈ సంఘంలో 12 మంది సభ్యులు వున్నారు. వీరిలో పాకిస్తాన్, ఆరబ్ రిపబ్లిక్, సెనెగల్ ఉరుగ్వే, మెక్సికో, పోలండ్, అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సు, రష్యా, ఆస్ట్రేలియాలనుంచి నిపుణులుసేకరిస్తారు.

ఇంకా ఒకటి రెండు దేశాలనుంచి నిపుణులను నియమించాలనిగూడా శ్రీ థాంట్ ఆలోచిస్తున్నారు. నిపుణులను గూడా నిర్ణయించిన అనంతరం శ్రీ థాంట్ ఈ సంఘం ఏర్పడినట్లు ప్రకటిస్తారు.

శ్రీ జోషీ ఇప్పుడు బాలలవిదేశ వ్యాపార మంత్రిత్వ శాఖలో పనిచేస్తున్నారు.

దొంగవ్యాపారులను శిక్షించి అక్రమలాభాల ఆర్జనను నిరోధించవలసిందని కోరుతూ భారత మహిళా సమాఖ్యవారు ఇటీవల న్యూఢిల్లీలో పార్లమెంటుభవనం ఎదుట ప్రదర్శనలు జరిపారు.

కేరళలో తిరిగి కాంగ్రెసు ప్రభుత్వాన్ని రానివ్వం

ఎస్. ఎస్. పి. అధ్యక్షుడు జోషి స్పష్టీకరణ

త్రివేండ్రం, సెప్టెంబరు 12 : కేరళలో తిరిగి కాంగ్రెసును అధికారానికి తీసుకునివచ్చే ఎటువంటిచర్యకు తమపార్టీ పూనుకోదని సంయుక్త సోషలిస్టుపార్టీ (ఎస్. ఎస్. పి) అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎం. జోషీ నేడిక్కడ స్పష్టంచేశారు.

రాష్ట్రపరిపాలనా నిర్వహణలో తమపార్టీ కమ్యూనిస్టులతో చేతులు కలపదని కూడా ఆయన చెప్పారు.

ఎస్. ఎస్. పి. కేరళవిభాగంయొక్క రెండు రోజులప్రత్యేక సభకు శ్రీ జోషీ ప్రారంభోత్సవం జరిపారు. కేరళలో కాంగ్రెసుకు ఎక్కువమందీ మద్దతులేదని, అందువల్ల తమ పార్టీ శంకర్ మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించిందని శ్రీ జోషీ తెల్పారు.

ఇప్పుడింక ప్రజలు తాము కోరుకున్న ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసుకునే హక్కును సంరక్షించేటటువంటి విధానాన్ని పార్టీరూపొందించవలసియున్నదని ఆయన ఉద్ఘాటించారు.

శ్రీ జోషీ ఇంకా యిలా అన్నారు :

"ఎస్. ఎస్. పి. తమకు చెప్పకోదగిన మద్దతు, సమున్నతమైన వ్యవస్థ ఉన్నచోట్ల మాత్రమే అభ్యర్థులను నిలబెట్టాలి. ఇతర ప్రతిపక్షాలుకూడా ఈ పద్ధతిని అనుసరించినట్లయితే ప్రజల అభీష్టాన్ని మన్నించినట్టు అవుతుంది. ప్రజలకు తాము కోరుకున్న ప్రభుత్వం ఏర్పడుతుంది.

"ఎస్. ఎస్ పి. ప్రత్యేకమైనవ్యవస్థ" దానికి ఇతర పెద్దరాజకీయపార్టీలతో ప్రాథమిక విభేదాలు ఉన్నాయి. అందువల్ల మేము సమష్టిఉద్యమాలు, మిశ్రమ ప్రభుత్వాలతో చేరే అవకాశంలేదు. ఎస్. ఎస్. పి. ప్రాథమిక విధానం, వారి కార్యక్రమాల మధ్య తేడా లేనంతవరకు మా పార్టీ ఏ కాంగ్రెసేతర పార్టీ ప్రభుత్వాన్నయినా, పార్టీల మిశ్రమ ప్రభుత్వాన్నయినా సహిస్తుంది. ప్రజల ప్రయోజనాల సంరక్షణకు మేము కావలి ఉంటూనే ఉంటాం. ఈ వ్యవహారంలో కార్యకర్తలను ఏర్పాటుచేసి, కార్యక్రమాలు, విధానాలద్వాల ప్రజల విశ్వాసాన్ని సంపాదించగలమని ఆశిస్తున్నాను.

"అనేక సాంఘిక, రాజకీయ దొసగులను నిర్మూలించే విధానాన్ని రూపొందించవలసిన అవశ్యకత ఎక్కువగా ఉన్నది."

ఎస్. ఎస్. పి. కేరళ విభాగం అధ్యక్షుడు శ్రీ కే. చంద్రశేఖరన్ అధ్యక్షత వహించారు. ఆయన ఉపన్యసిస్తూ కేరళ ప్రజలు కాంగ్రెసు పరిపాలనతో విసుగెత్తిపోయారని, ప్రజలు రాష్ట్రపతి పాలనను చాలాకాలంవరకు ఆహ్వానించగలరని అన్నారు. ఎన్నికనిమిత్తం కాని ఇతర కార్యకలాపాలకు గాని తమపార్టీ కాంగ్రెసుతో ఎటువంటి ఒప్పందం చేసుకునేసమస్య లేదని ఆయన స్పష్టంచేశారు.

శ్రీ సుధాలిమాయే మాట్లాడుతూ దేశంలోని సోషలిస్టు శక్తులన్నీ కాంగ్రెసుతో సహకరించే ఉద్దేశాన్ని శాశ్వతంగా విడనాడాలని కోరారు.

ఈ సభలో సుమారు 200 మంది ప్రతినిధులు, 100 మందికిపైగా పరిశీలకులు పాల్గొంటున్నారు. సభ రాష్ట్రంలో సర్వ ఎన్నికలకు పార్టీ కార్యక్రమాన్ని రూపొందిస్తుంది.

'కట్టబొమ్మ' గ్రంథం అంకితం

హైదరాబాద్, సెప్టెంబర్ 15: శ్రీ గిడుగు సీతాపతి నిన్న శ్రీ కృష్ణదేవరాయ భాషానిలయంలో మద్రాసు రాష్ట్ర మంత్రి శ్రీ సేకా రంగయ్యప్పారావుకు 'కట్టబొమ్మ' గ్రంథాన్ని అంకితము చేశారు. సభా వేదికపై శ్రీ తెన్నేటి విశ్వనాథం అధ్యక్షత వహించారు. డాక్టరు దినాకర్, వెంకటావధాని, శ్రీ ఖండవల్లి లక్ష్మీరంజనం గ్రంథ ప్రశస్తి వివరించారు. మాట్లాడారు.

దక్షిణ రొడీషియా స్వాతంత్ర్యం సమస్య

ప్రజలతీర్పుకు కట్టుబడి ఉంటామని స్మిత్

లండన్, సెప్టెంబరు 12 : దక్షిణ రొడీషియా స్వాతంత్ర్యం విషయమై తాము చేసిన ప్రతిపాదనపై వోటింగులో ప్రజలు వ్యతిరేకాభిప్రాయాన్ని ప్రకటిస్తే తాము వోటమిని స్వీకరిస్తామని దక్షిణరొడీషియా ప్రధాని శ్రీ ఐయాన్‌స్మిత్ నిన్నరాత్రి ఇక్కడ టెలివిజన్ గోష్ఠిలో వెల్లడిచేశారు.

వస్తుతానికి ఏకపక్షంగా స్వాతంత్ర్యాన్ని ప్రకటించటం వీలుపడదని ఆయన అన్నారు.

ఆఫ్రికన్లు, యూరోపియన్లు ఎవరుకాని రాజకీయ పక్షాలలో సంప్రతింపవలసి ఉన్నదని తాము అనుకోవటంలేదని, ఇదివరలో ఇటువంటి పరిస్థితి ఏర్పడినప్పుడు తాము ప్రజలవోటు తీసుకున్నామని శ్రీ స్మిత్ తెలియచేశారు.

సర్‌హ్యూమ్‌తో జరిపిన చర్చల్లో శ్రీ స్మిత్ తమదేశానికి యివ్వబడే స్వాతంత్ర్యానికి సార్వత్రిక ఆమోదల ప్రాతిపదికగా ఉండాలని అంగీకరించారని నిన్న ఇక్కడ వెలువడిన సంయుక్త ప్రకటన తెల్పింది.

వస్తుత రాజ్యాంగం, వోటింగు హక్కుల ప్రాతిపదికపై తమదేశానికి స్వాతంత్ర్యం యివ్వాలని శ్రీ స్మిత్ కోరుతున్నారు. దీనిని దక్షిణరొడీషియా జనాభాలో అధికసంఖ్యాకులు సమర్థిస్తున్నారనే నమ్మకం తమకు లేదనని శ్రీ స్మిత్ తెలియచేసినట్టు ప్రకటన పేర్కొన్నది.

ఈ విషయమై బ్రిటిష్ ప్రభుత్వం సంతృప్తి చెందవలసి ఉన్నదని దక్షిణ రొడీషియా ప్రధాని గుర్తించారని, దక్షిణ రొడీషియాకు స్వాతంత్ర్యాన్ని మంజూరు చేయించటానికి ఈ విషయాన్ని ఎంతబాగా విడమరిచింగలమా అని ఆయన ఆలోచించనున్నారని ప్రకటన తెలియచేసింది.

పశ్చిమ బెంగాల్ మాజీ మంత్రి అరెస్టు

కలకత్తా, సెప్టెంబరు 11 : పశ్చిమ బెంగాల్ ఎగువసభ సభ్యుడు, మాజీమంత్రి, అయిన శ్రీ అతులోష్ఘోష్‌ను, ఆయన సోదరుడు దిలీప్ ఘోష్‌ను, వారినివాసంవద్ద పోలీసులు ఈ ఉదయం అరెస్టుచేశారు.

ఒక్కొక్కరికి రు. 30 వేలు జామీనుపై విడుదలచేస్తూ ఛీఫ్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు ఆదేశించారు. ఈ ఇద్దరిపైన అవినీతిరహిత పోలీసుశాఖ కొన్ని ఆరోపణలుగురించి దర్యాప్తు చేస్తున్నది. ఈ ఉదయం వారి నివాసభవనం 6 గంటలసేపు సోదా చేయబడింది.

నాజివీడులో భారత చెకుముకు పోటీలు

నూజివీడు, సెప్టెంబర్ 15 : స్థానిక స్పోర్టింగ్‌క్లబ్‌వారు అక్టోబర్ ఏడునుతేదీనుంచి 15 వ తేదీవరకు 13 వ అఖిలభారత చెకుముకుపోటీ పందెములు నిర్వహిస్తారు. ఎంట్రీలకు సెప్టెంబర్ 29 వ తేదీ వరకు గడువు వుంది. టీములు ఆరుగురు ఆటగాళ్ళు వుండగలరు. ఇతరవివరములు క్రింది చిరునామాకు వ్రాయవలెను : బి. కొండలరావు, కార్యదర్శి, స్పోర్టింగ్‌క్లబ్. నూజివీడు, కృష్ణాజిల్లా, మున్నెన్నడు తానంతనై భగవుగా ఈ పోటీలను ఏర్పరచుచున్నట్టు, క్లబ్ అధ్యక్షుడు పి. బాలకృష్ణతెలియజేశారు.

హైద్రాబాద్ వార్తలు

రాజ్‌భవన్ వార్తలు

హైదరాబాద్, సెప్టెం 14 : ఉపరాష్ట్రపతి గవర్నర్, శ్రీమతి పద్మజా నాయుడు తానుపిల్లి సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రిని సందర్శించారు.

సాయంత్రం శ్రీమతి తానుపిల్లి రాష్ట్ర సాంఘిక సంక్షేమ మండలి అధ్యక్షురాలు శ్రీమతి శారదాదేవి కలుసుకున్నారు. శ్రీ కె. సి. నంబియార్ దంపతులు రాజ్‌భవన్ విడిచివెళ్లారు.

శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య

హైదరాబాద్, సెప్టెం 14 : మునిసిపల్ పరిపాలనాశాఖ మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య సెప్టెంబర్ 23 న గుంటూరు వెడతారు.

జిల్లా పంచాయతీ మండలులు

హైదరాబాద్, సెప్టెం 14: శ్రీ రామనాథ్ తమ్మనార్ ఏకగ్రీవముగా నిజామాబాద్ పంచాయతీరాజ్యమండలి అధ్యక్షులుగాను శ్రీ యల్. కేశవరెడ్డి ఉపాధ్యక్షులుగాను, శ్రీ కిషన్‌రావు కార్యదర్శిగాను ఎన్నికైనారు. శ్రీయుతులు శ్రీధర్ రెడ్డి, గోపాలరావు, కె. రాజ్ రెడ్డి, కె. గోవిందరెడ్డిని సభ్యులుగా ఎన్నుకున్నారు.

మహబూబ్‌నగర్ జిల్లా పంచాయతీరాజ్య మండలికి శ్రీ డి. కె. సత్యారెడ్డిని అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. శ్రీ గోపాలరావు ఉపాధ్యక్షులుగాను శ్రీ పి. నరసింహారెడ్డి కార్యదర్శిగాను ఎన్నికైనారు. మరో నలుగురిని కార్యనిర్వాహకవ్యక్తులుగా ఎన్నుకున్నారు.

శ్రీ తోట నరసయ్య మృతి

బందరు, సెప్టెంబరు 13: కృష్ణాజిల్లా ప్రముఖ కాంగ్రెసువాది శ్రీ తోట నరసయ్య (65) నిన్న విజయవాడలో చనిపోయారు. రాత్రి వారి భౌతికదేహాన్ని బందరులోని వారి యింటికి తీసుకువచ్చారు. వేడిక్కడ వారికి అంత్యక్రియలు జరిగాయి. శ్రీ నరసయ్యగారు దేశస్వాతంత్ర్యం కొరకు కాంగ్రెసు పిలుపుతో అనేక ఉద్యమాలలో పాల్గొని, ఎవరుచేయని సాహసకార్యాలెన్నో చేసారు. బందరు కోటదుర్గంపై కాంగ్రెసు జండా ప్రతిష్ఠించే టప్పుడు అప్పటి పోలీసువారి దారుణ హింసకాండకు గురికాబడ్డా వెట్టుపోక, బందరులోనే గాక కృష్ణాజిల్లా కాంగ్రెసు చరిత్రలో అపూర్వమైన వ్యక్తిగా, ప్రజాసేవకులుగా పేరు గాంచిన ప్రముఖులు: మోటారు కార్మికుల సౌకర్యాలకోసం అహర్నిశలు కృషిచేసేవారు. కొంతకాలంగా అస్వస్థతగా వుంటూ నున్న విజయవాడలో చనిపోయారు. వీరికి భార్యా, ముగ్గురు పుత్రులు, యిరువురు కుమార్తెలు ఉన్నారు.

శ్రీ వేంకటేశ్వరస్వామి ఆదాయం

తిరుపతి, సెప్టెంబరు 15: శ్రీ వేంకటేశ్వరస్వామికి 1964 జూలైమాసంలో దేవాలయములనుండి రు 954211-91 లు ఆదాయము వచ్చింది. (స్వ. వి.)

క్రీడారంగం

ఎమర్సన్‌కు అమెరికా టెన్నిస్ ఛాంపియన్ షిప్

ఫారెస్ట్‌హిల్స్ (న్యూయార్క్), సెప్టెంబర్ 14: వింబుల్డన్ విజేత ఆర్. ఎమర్సన్ (ఆస్ట్రేలియన్) నే దీక్కడ అమెరికా టెన్నిస్ ఛాంపియన్ షిప్‌ను కూడా చేబట్టాడు. నేడు సింగిల్స్ ఫైనలులో శ్రీ ఎమర్సన్ శ్రీ స్టోతేపై (ఆస్ట్రేలియన్) 6.4. 6.1, 6.4 గేములతో గెలుపొందాడు.

వింబుల్డన్ ఫైనలులోకూడా వీరిద్దరే పోటీచేసిన విషయం పాఠకులకు విదితమే. 13 వ సెమిఫైనల్సులో ఎమర్సన్, జోస్ మెక్సిస్ (అమెరికా) 7-5, 13-11, 6-4 గేముల లోను, స్టోతే, నిరుటిఛాంపియన్ ఎల్. బిగ్-నాను (మెక్సికో) 6-3, 8-6, 6-4 గేములతోను ఓడించారు

స్త్రీల ఛాంపియన్‌షిప్‌ను మారియాబ్యూనో చేజిక్కించుకుంది.

హైదరాబాద్ క్రికెట్ ఆటగాళ్ళకు పిలుపు

బొంబాయి, సెప్టెంబర్ 14 ఆస్ట్రేలియాతో క్రికెట్‌పోటీల సందర్భంగా సెప్టెంబర్ 24 వ తేదీనుంచి మద్రాసులో జరిగే శిక్షణకు దేశమంతటినుంచి 36 మంది క్రికెట్ ఆటగాళ్ళు ఆహ్వానించబడినారు. హైదరాబాద్ ఆటగాళ్ళు ఎస్. ఎల్, జయసింహ, అబ్బాస్ అలీబేగ్, మహేంద్రకుమార్‌లకు ఆహ్వానాలు అందినవి.

21 తేదీనుంచి ఎప్పుడైనా ఢిల్లీతో చర్చలకు సిద్ధం

నాగాజాతి తిరుగుబాటుదారుల వైఖరి: కోహిమా సమీపగ్రామంలో ప్రాథమిక సంభాషణల సమాప్తి

కోహిమా, సెప్టెంబర్ 14:

సెప్టెంబర్ 21 వ నాదీ తర్వాత ఏ రోజునైనా భారతప్రభుత్వంతో శాంతి స్థాపనాదర్శాలకు తాము సిద్ధమేనని అజ్ఞాత వాసంలోవున్న నాగజాతినాయకులు తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వ ప్రతినిధివర్గంలో ముగ్గురు అధికారులు, పార్లమెంటు సభ్యులలో ఒకరు, నాగారాష్ట్రం ముఖ్యమంత్రి శ్రీ షిలూ ఆవో, రాష్ట్రప్రభుత్వానికి చెందిన ఇంకొకరు భారత ప్రతినిధివర్గంలో వుండగలరని విశ్వసనీయంగా తెలియవచ్చింది.

ఇప్పటికు సమీపగల చేడమా గ్రామంలో నాగరాష్ట్రం శాంతిప్రతినిధివర్గం అజ్ఞాతవాస నాయకులతో నేడు ప్రాథమికపు చర్చలు జరిపారు అనంతరం అస్సాం ముఖ్యమంత్రి, శాంతి ప్రతినిధివర్గ సభ్యుడు శ్రీ బి. పి. చాలిహా నాగజాతి తిరుగుబాటుదారుల సంసిద్ధతపై ఒక ప్రకటనచేశారు

నేటి మధ్యాహ్నం రెండుగంటల సమ్మిట సమావేశం ప్రారంభమైంది. మూడు గంటల చర్చ సమ్మిట సమాధానం కుదిరి, నిరవధికంగా సభ వాయిదాపడింది. మళ్ళీ ఈ వక్కాణ మధ్య చర్చలు జరుగవు.

శాంతి ప్రతినిధివర్గం తరపున రెవరెండ్ మైకేల్ స్కాట్, బాప్టిస్ట్ చర్చి కౌన్సిల్, నాయకులు అస్సాంముఖ్యమంత్రి శ్రీ బి. పి. చాలిహా పాల్గొన్నారు. అజ్ఞాతవాస నాయకుల తరపున శ్రీ ఇషాక్ సేమా, శ్రీ కె. ఆవో పాల్గొన్నారు. నాగాలాండ్ ఫెడరల్ ప్రభుత్వం అంటూ ఒకటి వున్నదని అందులో తాను విదేశాంగమంత్రినని సేమా, అంతరంగిక వ్యవహారాల మంత్రినని ఆవో చెప్పుకొంటున్నారు ఇంకా చాలామంది తిరుగుబాటు బాధితులు కూడా చర్చలలో పాల్గొన్నారు ఫిలేభరులమ ఈ సభకు తిరుగుబాటు నాయకులు రావిన్నవేదు రహస్య సమాలోచనలు జరిగినవి

అస్సాం ముఖ్యమంత్రి శ్రీ చాలిహా నాగరాష్ట్రం గవర్నర్ శ్రీ విమ్లసాహేతో నేటి రాత్రి సంభాషణలు జరిపారు

తిరుగుబాటు నాయకులలో ప్రముఖులతో శాంతిస్థాపనపై ముఖాముఖి చర్చలు జరపడం ఇదే మొదటిసారి

శాస్త్రికి నివేదిక

భారత ప్రభుత్వంలో విదేశ వ్యవహారాల శాఖ కార్యదర్శి శ్రీ సైకి. గుంటిపియా నేటిఉదయం న్యూఢిల్లీకి దిమాపూర్‌మీదుగా బయలుదేరివెళ్ళారు. కోహిమా చర్చలపై ప్రధాని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రికి ఆయన వివరిస్తారు.

శ్రీ షిలూఆవో మోకోచుంగ్‌లో పర్యటించినవ్వారు అచ్చట ప్రముఖ అజ్ఞాతవాస నాయకులతో సంభాషించారు శాంతి రక్షణ కాలం పొడిగించవలసిన ఆవశ్యకత గురించి, రాజకీయ పరిష్కారానికి చిత్తశుద్ధితో పని చెయ్యవలసిన ఆవశ్యకత గురించి ఆయన వారికి వివరించినట్లు తెలుస్తున్నది

శ్రీలంకనుండి దొంగ వ్యాపారం

5 గురిపై కేసు దాఖలు

ఒంగోలు, సెప్టెంబర్ 15 సింహళ వాస్తవ్యుడైన చినతంబి నాగరత్నంపైన మరో 4 గురిపైన స్థానిక సెంట్రల్ ఎక్సయిజు మూవరింటెండెంటు గత గురువారం క్రిపిసి 190, కస్టమ్స్ చట్టం 135 సెక్షన్‌లక్రింద వేరొక్కటి పత్రాన్ని స్థానికి అదనపు మున్సిఫు మేజిస్ట్రేటు ఎదుట దాఖలుచేశారు

ప్రాసిక్యూషన్‌వారి కథనం ప్రకారం కేసు వివరాలిలా "మొదటి ముద్దాయి నాగరత్నం సింహళ వాస్తవ్యుడు చాలా లాంచీలున్న ఆసామి. నిషేధించబడిన సరుకులను భారత్‌లోకి అక్రమంగా చేరవేసే దొంగవ్యాపారము సాగిస్తూ డబ్బు దండిగా సంపాదిస్తున్నారు. 1962 కస్టమ్స్‌చట్టం నిబంధనలను, 1947 ఎగుమతి దిగుమతుల (కంట్రోల్) చట్టం నిబంధనలనుండి తప్పించుకుంటూ మోసం చేస్తున్నాడు.

ఒంగోలుతాలూకాలో సముద్రతీరాన ఈత ముక్కలపద్ద రు 3 లక్షలు విలువచేసే లవంగాలు,జాజికాయలను దించడంద్వారా ముద్దాయి అంతా సైచట్టం నిబంధనలనుండి తప్పించుకోవాలని చూచారు."

ఈ కేసును సెంట్రల్ ఎక్సయిజుశాఖ అధికారులు పట్టుకొని రు 2,73,000 విలువచేసే సరుకును స్వాధీనం చేసుకున్నారు. హైదరాబాద్‌లోని సెంట్రల్ ఎక్సయిజు కలెక్టరు, ముద్దాయిలపై ప్రాసిక్యూషన్ జరిపేందుకు అనుమతినివ్వారు. (స్వ. వి.)

కలకత్తా ఆంధ్రసంఘం

కలకత్తా, సెప్టెంబర్ 7: కలకత్తా ఆంధ్ర సంఘం 27 వ సర్వ సభ్య సమావేశంలో 1964—65 సంవత్సరానికి కింది కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. శ్రీయుతులు ఎన్. ఎస్. జయంతి (అధ్యక్షుడు), డాక్టర్ ఇ. వి. కృష్ణమూర్తి (ఉపాధ్యక్షులు), వి. వి. కె. విశ్వేశ్వరరావు (కార్యదర్శి) మెట్టా అంజనేయులు (కోశాధికారి), పి. రామకృష్ణ (సహాయ కార్యదర్శి, పి. రామమోహనరావు, పి. హెచ్. ఎస్. ప్రకాశరావు, వి. ఎస్. ప్రసాదరావు, మంధా సత్యనారాయణమూర్తి, లక్కరాజు వెంకట్‌రావు, కె. కె. ఎస్. మాణిక్యరావు (సభ్యులు)

షార్ట్‌వేవ్ ట్రాన్స్మిటర్ సౌకర్యం

ఇందిరాగాంధి వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 14: విదేశ ప్రసార ప్రచారాలకు షార్ట్‌వేవ్ ట్రాన్స్మిటర్ వుండవలెనా, మీడియమ్‌వేవ్ ట్రాన్స్మిటర్ వుండవలెనా అన్నవిషయం మంత్రివర్గ పరిశీలనలో వస్తుతవున్నట్లు కేంద్రసమాచార బ్రాడ్‌కాస్టింగ్ శాఖామంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నేడు తనశాఖకుచెందిన పార్లమెంటుసభ్యుల సలహాసంఘ సమావేశంలో చెప్పినట్లు తెలుస్తున్నది.

శక్తివంతమైన ట్రాన్స్మిటర్‌గురించి సాంకేతిక దృక్పథంతో పునః పరిశీలనలు జరుగుతున్నవని, ఇంతవరకు వెయ్యి కిలోవాట్ల మీడియమ్‌వేవ్ ట్రాన్స్మిటర్‌గురించే ఆలోచనలోవున్నదని 250 కిలోవాట్ల షార్ట్‌వేవ్ ట్రాన్స్మిటర్ ఇంకా బాగా ప్రసారం చెయ్యగలదని భావిస్తున్నారని చెప్పారు. షార్ట్‌వేవ్ ట్రాన్స్మిటర్ అయితే వగలా, రాత్రికూడా ప్రసారాలు వినవడగలవన్నారు. కేంద్రప్రభుత్వం త్వరలోనే ఒక నిర్ణయానికి రాగలదన్నారు ఒకటిరెండురోజులలో పార్లమెంటులో ఒక ప్రకటన చెయ్యబడగలదన్నారు. చౌకరకం రేడియోపెట్టెఉత్పత్తిని క్షీణింపచేయ్యవలసిన అవశ్యకతనుకూడా ఆమె వివరించారు

తూర్పు రైల్వేలో రైలు ప్రమాదం

కలకత్తా, సెప్టెంబరు 14: తూర్పు రైల్వేలో వైతిస్టేషన్ సమీపంలో జరిగిన రైలు ప్రమాదంలో ఆర్గురు క్షతగాత్రులైనారు వల్గురికి బాగా దెబ్బలు తగిల్గాయి.

గుల్బర్గా, సెప్టెంబరు 11: బీదర్‌లో నివాసిల్లతో నిండిన కందకంలో ప్రమాదవశాత్తు పడి ఇద్దరుస్త్రీలు, ఒకశిశువును మడ లంచారు



ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఈనెల 3 వ తేదీన హైదరాబాద్ దగ్గర కూకట్‌పల్లిలో రు 1 కోటి ఖర్చుతో నిర్మిస్తున్న ఇండియన్ డెటోనాటిక్సు కర్మాగారానికి శంకుస్థాపన చేశారు.

విరివిగా ఎరువుల ఫ్యాక్టరీల ఏర్పాటు

భారత్‌కు అమెరికా సంస్థ సిఫార్సు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 14: మనదేశంలో రసాయనిక ఎరువులవాడకం కనీసలక్ష్యాన్ని సాధించగలిగేందుకు కొత్తగా పెక్కు ఎరువుల ఫ్యాక్టరీలు ఏర్పాటు చేయటంతోపాటు, ఇప్పటున్నవాటి ఉత్పాదక శక్తిని అభివృద్ధి పరచటం అవసరమని అమెరికా అంతర్జాతీయ అభివృద్ధిసంస్థ సిఫార్సు చేసినట్లు తెలుస్తోంది.

మన దేశంలోని అమెరికా అంతర్జాతీయ అభివృద్ధిసంస్థ అధ్యర్యాన ఒక పరిశీలక బృందం రూపొందించిన వివేదిక ఆధారంగా ఈ సిఫార్సు చేయబడింది. దీనిని కేంద్ర ఆహారశాఖకు సమర్పించటం జరిగింది.

వ్యవసాయోత్పత్తిని అభివృద్ధి పరచేందుకు 1971 నాటికి కనీసం 47 లక్షల టన్నుల రసాయనిక ఎరువులు వాడుకోవలసి ఉంటుందని ఈ సంస్థ నిర్ణయించినట్లు తెలుస్తోంది.

అవసరమైన ఎరువులను సరఫరా చేయగలిగేందుకు 29 లక్షల 70 వేల టన్నుల నైట్రోజన్, 14 లక్షల 90 వేల టన్నుల ఫాస్ఫేట్ ఉత్పత్తికి దేశంలోనే సదుపాయాలు కల్పించుకోవాలని, 10 లక్షల 90 వేల టన్నుల పొటాషియం దిగుమతి చేసుకోవాలని అమెరికా అంతర్జాతీయ అభివృద్ధిసంస్థ సిఫార్సుచేసింది.

దేశంలో మధ్యరకపు టాంకుల నిర్మాణానికి, సమగ్రపథకం

థామస్ వెల్లడి: తేలికరకపు వాటి తయారీకి రష్యా తోడ్పాటును కోరలేదని వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 14: దేశంలో తేలికరకంటాంకుల తయారీకి భారత ప్రభుత్వం, సోవియట్ యూనియన్‌నుంచి ఏవిధమైన సహాయాన్ని అర్థించలేదని, రక్షణఉత్పత్తి శాఖామంత్రి శ్రీ ఏ. ఎమ్. థామస్ నేడు లోక్‌సభలో వెల్లడించారు.

శ్రీయుతులు జీ. ఎల్. బెర్వా, సురేంద్ర పాల్‌సింగ్, డి. పి. శర్మ అడిగిన ప్రశ్నలకు సమాధానం యిస్తూ, మధ్యరకపు తేలికరకపు టాంకులను తయారుచేయటానికి భారత్ ఒక సమగ్రమైన పథకాన్ని చేసుకున్నదని, భారీ టాంకులను తయారుచేసే ఆలోచన భారత దేశానికి లేదని తెలియజేశారు.

అవడిపద్ద తయారుకానున్న ఎకర్స్ మధ్యరకపు టాంకులంటి వాటిని ఉత్తర దేశంలోను యింకా యితరత్రాను ఎన్నో పరీక్షలు చేసిమాచినట్లు మంత్రి చెప్పారు. ఈ పరీక్షలు చాలావరకు ఇయ్యప్రదమైనవాయనీ, యింకా కొన్నిప్రయోగాలు త్వరలో పూరి కాగలవనీ భావిస్తున్నామని గూడా ఆయన తెలిపారు.

టాంకు ఫ్యాక్టరీ, టూల్‌రూమ్, మెషిన్ షప్, ప్లేట్ ఫాబ్రికేషన్ షాపులలో ఉత్పత్తి ప్రారంభించిందన్నారు.

రక్షణమంత్రి సోవియట్ యూనియన్‌లో యిటీవల కొన్ని సంప్రదింపులు జరిపి తిరిగి వచ్చారనీ, అక్కడ, అమెరికాలోను తాను చేసుకున్న ఒప్పందాలనుగురించి సభకు నివేదిస్తారనీ శ్రీ థామస్ తెలియజేశారు.

తేలిక, మధ్యరకపుటాంకుల తయారీని ప్రస్తావించి, కొన్నిభాగాలను దిగుమతి చేసుకోవలసి ఉన్నప్పటికి, వీటిని వంతవరకు దేశీయ భాగాల వినియోగాన్ని పెంపొందించటమే ప్రభుత్వ ఉద్దేశ్యమన్నారు.

నిర్ణీత కార్యక్రమంప్రకారం, మొదటి టాంకు, 1965 ఆఖరుకు ఫ్యాక్టరీనుంచి వెలువడాలన్నారు.

టాంకులకు కావలసిన తుపాకులు యింకా కొన్ని యితరసామగ్రిని బ్రిటిష్ యుద్ధ కార్యాలయ సహాయ సహకారాలతో తయారు చేయవలసి ఉంటుందన్నారు.

టర్కీలోని గ్రీకు పౌరుల పంపివేత

టర్కీ ప్రకటన: బుధవారం భద్రతామండలి సమావేశం

అంకారా, సెప్టెంబరు 14: టర్కీలో వుంటున్న గ్రీకు పౌరులలో 79800 మందికి అనుమతించబడిన గడువు బుధవారంతో తీరిపోతుంది గనుక వారిని 10 రోజులలో దేశంనుంచి పంపివేస్తామని టర్కీ అంతరంగిక శాఖామంత్రి శ్రీ రోట్రక్ ఒక ప్రకటన చేశారు. మరోమూడువేల మంది గ్రీకుల నివాసానుమతి పత్రాలుపునరుద్ధరించబడవన్నారు. కొందరు గ్రీకులు ఇష్టపూర్వకంగా అప్పుడే వెళ్లిపోయారనితెలిపారు.

సైప్రస్ పరిస్థితిపై సమితి కార్యదర్శి నివేదిక పరిశీలనకు భద్రతామండలి బుధవారం రాత్రి సమావేశమవుతుందని సమితి కార్యాలయం ప్రకటించింది.

ఎథెంకాయ్‌పద్దగల టర్కిష్ ప్రజలకు ఆహారం మున్నగు సదుపాయాలను స్వయంగాకల్పించడానికి టర్కీప్రభుత్వం నిశ్చయించింది. ఈ సంగతి సమితి సేనాని శ్రీలిమ్మయ్యకు ఆయా ప్రభుత్వాలకు తెలుపబడింది.

టర్కీ ఉప ప్రధాని శ్రీ కెమాల్ దతిర్ నేడు అంకారాలో మాట్లాడుతూ సప్లయిలు అనమోర్ దేవులో సిద్ధంగా వున్నవని అని సైప్రస్‌కు సంపబడగలవని చెప్పారు.

ఒరిస్సా మంత్రులపై ఆరోపణల దర్యాప్తు

భువనేశ్వర్‌కు ఉన్నతాధికారుల రాక: పార్టీ నాయకత్వంపై ఢిల్లీలో ఇంకా చర్చలు

భువనేశ్వర్, సెప్టెంబర్ 14: కేంద్ర దర్యాప్తు సంస్థ ఉన్నతాధికారు లిద్దరు నేటి ఉదయం ఢిల్లీనుంచివచ్చారు. కొందరు ఒరిస్సా మంత్రుల, మాజీమంత్రుల విషయమై చేయబడిన ఆరోపణల ప్రాథమిక విచారణ సందర్భంలో వీరు ఇక్కడికివచ్చినట్లు తెలిసింది. వీరి పేర్లు గురుదాస్ మల్, పి. వి. సింగోరాని. ఈ ఇద్దరూ ఇక్కడ కొంత కాలం వుండగలరని కూడా తెలిసింది.

కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కామరాజ్ నేటి రాత్రి న్యూఢిల్లీలో దేశీయాంగమంత్రి శ్రీ నందాతో ఒరిస్సా శాసనసభ కాంగ్రెసుపార్టీ మాజీ నాయకుని ఎన్నికగురించి చర్చించారు. అంతకుముందు విలేఖరులతో మాట్లాడుతూ ఇంకా అభ్యర్థి నిర్ణయం చేయలేదని చెప్పారు. మాజీ ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ బిజూ పట్నాయక్‌కూడా శ్రీ నందాను నేడు కలుసుకున్నారు.

ఉత్తర్‌ప్రదేశ్ గవర్నరు శ్రీ విశ్వనాథదాసు నేడు లక్నోలో విలేఖరులతో మాట్లాడుతూ ఒరిస్సా నాయకత్వానికై తమకు ప్రధాని శ్రీ శాస్త్రివద్దనుంచి ఇంకా పిలుపు రాలేదన్నారు. ఒకవేళవస్తే పరిశీలించగలమన్నారు. "నా వయస్సు 75 దాటుతున్నది. అదే కష్టమయిన విషయం. అయినా ప్రధాని ఇచ్చే సలహాను తగుశ్రద్ధతో పరిశీలిస్తాను" అని చెప్పారు

భారత్‌కు ప్రపంచ బ్యాంకు సహాయం

సద్వినియోగం అయినట్లు శ్రీ నాప్ అభిభాషణ

కలకత్తా, సెప్టెంబర్ 14: భారత దేశంలో 35 ప్రాజెక్టులకు ప్రపంచ బ్యాంక్ సహాయం చేకూర్చిందని, ఆ సహాయం చాలా వరకు సద్వినియోగం చేయబడిందని ఆ బ్యాంకు ఉపాధ్యక్షుడు శ్రీ జె. బి. నాప్ నేడు ఇచ్చట విశదంచేశారు.

శ్రీ నాప్ టోకియోనుంచి ఇచ్చటికి వచ్చారు. భారత్‌లో ఆయన 10 రోజులపాటు వుంటారు. దేశంలోని పారిశ్రామిక ప్రాంతాలను కొన్నింటిని సందర్శిస్తారు. ఢిల్లీలో అధికారులతో మంతనాలు జరుపుతారు.

ప్రపంచ బ్యాంక్ ఇచ్చిన సహాయం కొంత బాగా వినియోగింపబడిందని, మరికొంత అంత బాగా వినియోగింపబడలేదని, మొత్తంమీద అమలు జరిగిన కార్యక్రమం సంతృప్తికరంగా వున్నదని ఆయనలన్నారు.

యల్. ఐ. సి. సిబ్బంది నిరాహారదీక్ష

మద్రాస్, సెప్టెంబర్ 14: జీవిత భీమా సంస్థకుచెందిన 32 మంది ఉద్యోగులు మౌంటురోడ్ జోనల్ ఆఫీసు ముందు నిరాహారదీక్ష ప్రారంభించారు. ఇది రెండురోజులు జరుగుతుంది. నిరాహారదీక్ష చేసేవారు మినహా మిగిలినవారు మామూలుగా ఆఫీసుకు వెళ్లి పనిచేశారు.

చతుర్థ ప్రణాళిక ప్రాతిపదిక లక్ష్యాలు

శ్రీ మన్నారాయణ్ సూచనలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 13: గరిష్ట ప్రమాణంలో ఉద్యోగాలను కల్పించటం ప్రతి కుటుంబానికి ఆహార, వస్త్ర, గృహ, విద్య వైద్యసౌకర్యాలకు సంబంధించిన కనీస స్థాయిలను సాధించిపెట్టడం చతుర్థ ప్రణాళికకు ప్రాతిపదిక లక్ష్యాలుగా ఉండాలని ప్రణాళికా సంఘం సభ్యుడు శ్రీ శ్రీమన్నారాయణ్ బావిస్తున్నారు.

ప్రణాళికాసంఘం పత్రిక 'యోజన'లో వ్యాసం వ్రాస్తూ ఆయన చతుర్థప్రణాళిక విషయంలో అనుసరించవలసిన వైఖరిని గూర్చి చర్చించారు.

పంచమ ప్రణాళికాంతానికి 'కనీస జీవనస్థాయి'ను సాధించబూనికి తీసుకున్న వాగ్దానాన్ని ఎంతమట్టుకు నెరవేర్చలమో దానిపై చతుర్థ, పంచమ ప్రణాళికల విజయం యుద్ధంగా ఆధారపడి ఉంటుందని శ్రీ శ్రీమన్నారాయణ్ వ్రాశారు. పంచమ ప్రణాళికాంతానికి భారతీయులకందరికీ నెలకు కనీసం రు 100 ల ఆదాయం ఉండేట్లు చూడాలంటే ఇప్పటినుంచీ ఎంతో కష్టపడి పనిచేయాలనీ ఆయన సూచించారు.

కామరాజ్ మహారాష్ట్ర పర్యటన

అక్టోబర్ 11 నుంచి 17 వరకు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 14: అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కె. కామరాజ్ అక్టోబర్ 11 వ తేదీనుంచి 17 వ తేదీవరకు మహారాష్ట్రలో పర్యటించనున్నారు.

పార్లమెంటుసభ్యుడు డాక్టర్ పయ్యుడ్ మహమ్మద్ నేడు శ్రీ కామరాజ్‌ను కలుసుకొని ఇటీవల లక్నోలో జరిగిన ముస్లింనాయకుల సభలో చెయ్యబడిన ప్రసంగాల, తీర్మానాల వకర్ణను యిచ్చారు.

మధ్యప్రదేశ్ గవర్నర్ శ్రీ హెచ్. వి. పటాస్కర్‌కూడా నేడు శ్రీ కామరాజ్‌ను కలుసుకొన్నారు.

వృద్ధాప్యపింఛన్ల పద్ధతి

దేశమంతటా వర్తింప చేయాలని సంకల్పం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 14: వృద్ధాప్యపు పింఛన్లు పద్ధతిని దేశమంతటా అమలుజరపాలని, బొగ్గుగనుల కార్మికుల ప్రావిడెంట్ పథకాన్ని వైవేలిగ్రైట్ కార్పొరేషన్‌కు కూడా వర్తింపచేయాలని సాంఘికభద్రతాశాఖవారు ఆలోచిస్తున్నారు. ఆ శాఖకు చెందిన ఉపమంత్రి శ్రీ జగన్నాథరావు ఇవాళ రాజ్యసభలో ఎం. పి. భార్గవా అడిగినప్రశ్నకు సమాధానంగా ఈ విషయం తెలియచేశారు.

వృద్ధాప్యపు పింఛన్లపథకం ఇప్పుడు 5 రాష్ట్రాలలో అమలుజరుగుతోందని, శ్రీ రావు చెప్పారు.

1963 లో బ్యాంకుల కార్యకలాపాల విస్తరణ

రిజర్వు బ్యాంకు చే వివరాల ప్రకటన

బొంబాయి, సెప్టెంబర్ 14: భారత దేశంలో వాణిజ్యపు బ్యాంకులు, సహకార బ్యాంకుల మొత్తం కార్యాలయాల సంఖ్య 1963 లో 517 పెరిగి మొత్తం 7855 అయింది. దీనివల్ల ఒక బ్యాంకింగ్ కార్యాలయం సేవా కార్యకలాపాలు అభిమన్నవ్యక్తుల సరాసరి సంఖ్య, 1962 లో 60 వేలు ఉండగా 1963 లో 56 వేలకు పరిమితమైంది.

1963 లో భారతదేశంలో బ్యాంకులకు సంబంధించిన గణాంక వివరాలలో యీ విషయాలు పేర్కొనబడ్డాయి. వీటిని రిజర్వు బ్యాంకు నేడు ప్రకటించింది.

ఈ వివరాల మదింపుకు తీసుకున్న బ్యాంకు కార్యాలయాలలో రాష్ట్ర, కేంద్ర, పట్టణ (అర్బన్) సహకారసంఘాలు, బ్యాంకింగ్ యూనియన్లు, పారిశ్రామిక సహకారసంఘాలు గూడా ఉన్నాయి.

షెడ్యూల్డ్ బ్యాంకుల కార్యాలయాల సంఖ్య 5004 కు పెరిగింది. ఈ సంఖ్య 1962 లో 215 నుంచి 1963లో 396 కు హెచ్చింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 1962 లో 56 కార్యాలయాలు తెరువగా 1963 లో 67 కార్యాలయాలు ప్రారంభించింది.

షెడ్యూల్డ్ బ్యాంకులు వెలకొల్పినకొత్త కార్యాలయాలలో దాదాపు సగభాగం, 25 వేల కంటె తక్కువ జనాభాగల ప్రదేశాలలో ఏర్పాటైనాయి.

షెడ్యూల్డ్ బ్యాంకులు సమీకరించిన సంపత్తి పరపతి, పెట్టుబడులు, 1962 లో రు 186 కోట్ల 20 లక్షలు పెరుగగా 1963 లో రు 245 కోట్ల 90 లక్షలు పెరిగాయి.

చెల్లించబడిన మూలధనము, రిజర్వులు పెరుగుతునేవచ్చాయి. రిజర్వులు, మూలధనాన్ని మించిపోవటం 1963 లో విశేషం. ఇది ముందెన్నడూ జరగలేదు.

లాభాలు

వన్నులు లెఖ్ఖలోకి తీసుకోకుండా ఉన్నప్పుడు భారత విదేశీ షెడ్యూల్డ్‌బ్యాంకుల లాభాలు 1963 లో రు 2 కోట్ల 60 లక్షలు పెరిగాయి. 1962 లో యిని రు 10 లక్షలు తగ్గాయి. భారతషెడ్యూల్డ్ బ్యాంకుల వ్యాపార లాభాలు రు 13 కోట్ల 70 లక్షలు పెరుగగా వ్యాపార ఖర్చులు రు 13 కోట్ల 10 లక్షలు పెరిగాయి. 1962-లో యివి రు 16 కోట్లు 90 లక్షలు రు 16 కోట్ల 70 లక్షలు పెరిగి ఉన్నాయి.

భారత షెడ్యూల్డ్ బ్యాంకుల లాభాలు 1962 లో నాకుమాత్రంగా తగ్గగా 1963 లో రు 1 కోటి 40 లక్షలు పెరిగాయి.

విదేశి షెడ్యూల్డ్ బ్యాంకుల విషయంలో వ్యాపార లాభాలు రు 3 కోట్ల 30 లక్షలు, వ్యాపార ఖర్చులు రు 2 కోట్ల 20 లక్షలు పెరుగగా 1962లో లవి రెండూసమంగా ఒక టిన్నరకోట్లు పెరిగాయి.

వన్నుల వడపూర్వం నాటి లాభాలు 1963 లో రు 1 కోటి 20 లక్షలు పెరిగాయి.

నిరాటంకముగాను అక్షయమగాను ప్రాయుటకై
ఫిలో
హెంటెన్ పెన్ సీరీలు
ఇండస్ట్రియల్ టిపెన్సి కార్పొరేషన్
మద్రాసు-1

బోనస్ కమిషన్ సిఫార్సులపై నిర్ణయాలు

ప్రధానితో మంతనాలు: ప్రభుత్వం వైఖరిలో మార్పు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 14: భారతజాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్‌నాయకులు నేడు ప్రధాన మంత్రితో బోనస్ సంఘం సిఫార్సులపై ప్రభుత్వం ప్రకటించిన నిర్ణయాలను గురించి చర్చించారు.

ఈ చర్చలలో శ్రీయుతులు నందా, కృష్ణమూచారి, చవాన్, సంజీవయ్య, దాసప్ప స్వరన్‌సింగ్‌లుకూడా పాల్గొన్నారు.

భారతజాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ ప్రతినిధివర్గంలో శ్రీయుతులు కాశీనాథ్, పసవద, అంబేకర్‌లు వున్నారు.

బోనస్ మిషన్ సిఫార్సులలో ప్రభుత్వం చేసిన మార్పులమూలంగా ఇప్పుడువున్న పరిస్థితికన్నా హీనమైన పరిస్థితి ఏర్పడగలదని కార్మికనాయకులు ప్రధానమంత్రికి తెలియజేశారు.

ఈ మంతనాలు దాదాపు గంటపాటు జరిగాయి. ఈ వ్యవహారాన్ని త్వరగా ఫైసలు చేయాలని, బోనస్ తగాదాలు చాలా పరిష్కారం కావలసివున్నదని ఈ సందర్భంలో కార్మిక నాయకులు ప్రభుత్వ నాయకులకు సూచించారు.

కార్మికులు ఇప్పుడు అభిమన్నవ్ బోనస్ ఎంతమాత్రం దగ్గదన్న హామీ వుండాల్సి, వారికి ఏ సందర్భంలో హానిజరగదని మాట ఇవ్వాలని కోరారు.

ఇప్పుడు ఈ మంతనాలు జరిగిన అనంతరం ప్రభుత్వం వైఖరిలో కొంతమార్పు వచ్చినట్లు తెలుస్తున్నది. ప్రస్తుతం కార్మికులకు లభిస్తున్న బోనస్‌లను పరిరక్షించేందుకు తాగినట్లు తాను చేసుకోవివున్న నిర్ణయాలను మార్చడానికి ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తున్నది.

ఈ జరిగిన మంతనాలు వాస్తవిక దృక్పథంతో జరిగాయని, కార్మికుల యోగక్షేమాలను ప్రభుత్వం కాపాడగలదనే తాము అనుకుంటున్నామని అఖిలభారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ప్రతినిధి ఒకరు అన్నారు.

సీలేరు హైడ్రో ఎలక్ట్రిక్ స్కీమ్, సీలేరు

టెండరు నోటీసు

ఈ క్రింద తెలిపిన పనులకు సీలువేసిన టెండరులు చీఫ్ ఇంజనీర్ (సివిల్), 5-9-259, కింగ్‌కోటీ రోడ్డు, హైదరాబాదువారికి 15-10-64 తేదీకిగాని అంతకు ముందుగాగాని చేరునట్లు కోరబడుతున్నవి.

వరుస నెం.	పని పేరు	పని సుమారు విలువ	చెల్లించవలసిన సిరిధరావత్తు సొమ్ము	పూర్తిచేయ వలసిన కాలము	అమ్మకపు పన్నులో చేర్చి పెట్టు బడితే
(1)	(2)	(3)	(4)	(5)	(6)
1.	సవర్‌హార్బర్ భవనపునకప్పునకు స్టీల్ ట్రస్‌ను నవ్వయిచేసి ఫ్రాబికేషను మరియు ఎరక్షను పనులుచేయుట.	రూ. 4.00 లక్షలు	రూ. 10,000	31 మార్చి 1965	రూ.సైం. 30.60 K2

పై పనులు విశాఖపట్నం జిల్లా, నరసీపట్నం రోడ్డు రైల్వే స్టేషనుకు సుమారు 100 మైళ్ళ దూరమునున్న సీలేరు ప్రాజెక్టు ప్రాంతమున చేయవలసియున్నవి.

టెండరుచేయ ఆసక్తిగలవారు పైన ఆయా పనుల కెదురుగా తెలిపినట్లుగా ధరావతు సొమ్మును ప్రభుత్వ ఖజానాలో క్రింది చిరునామాతో సూపరింటెండింగ్ ఇంజనీరువారి ఖాతాకు చెల్లించవలయును. విజయము పొందిన టెండరుదారులు కాంట్రాక్టును అంగీకరించుటకు ముందుగా కాంట్రాక్టు విలువలో, ధరావతు సొమ్ముతో కలిపి 5% యుండునట్లు అదనపు సెక్యూరిటీ చెల్లించవలయును.

"Revenue Deposit to the credit of the Superintending Engineer, Sileru Hydro Electric Scheme, Sileru"

టెండరు ఫారముల ఖరీదును స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలోగాని, ఏ ప్రభుత్వ ట్రెజరీలోగాని, లేక సబ్-ట్రెజరీలోగాని సూపరింటెండింగ్ ఇంజనీరు, సీలేరు హైడ్రో ఎలక్ట్రిక్ స్కీమ్స్, సీలేరు వారి కార్యాలయమునందుగాని, సూపరింటెండింగ్ ఇంజనీరు, సీలేరు హైడ్రో ఎలక్ట్రిక్ స్కీమ్స్, సీలేరు, విశాఖజిల్లా వారి పేరుమీద P. W. III అదర్ రెవెన్యూ హెడ్ ఖాతాకు చెల్లించవలెను. ఈ సొమ్మును ఎట్టి పరిస్థితులోను వాపసు ఇవ్వబడదు.

టెండరు పెట్టు 21-9-1964 తేదినగాని లేక అటుతర్వాతగాని చీఫ్ ఇంజనీర్ (సివిల్) వారి కార్యాలయము, 5-9-259 కింగ్‌కోటి రోడ్డు, హైదరాబాదు, లేక సూపరింటెండింగ్ ఇంజనీరువారి కార్యాలయము, సీలేరు హైడ్రో ఎలక్ట్రిక్ స్కీమ్స్, సీలేరు, విశాఖజిల్లా నుండిగాని పొందవచ్చును.

ఇతర వివరములు ఏవైనను అవసరమైనచో క్రింది సంతకపుదారునినుండి ఆఫీసు వేళలలో తెలుసుకొనవచ్చును.

తంతి: "HYDRAULICS" హైదరాబాదు.

కె. వి. శ్రీనివాసరావు
చీఫ్ ఇంజనీరు (సివిల్)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ వర్క్సు (ప్రాజెక్టు) డిపార్టుమెంటు

టెండరు నోటీసు నెం. 6/64-65

ఈ దిగువ నుదహరించిన పనులకుగాను సీలువేసిన టెండర్లు శ్రీ నాగార్జున సాగర్ కెనాల్స్ సర్కిల్ సూపరింటెండింగు ఇంజనీరు వారిచే గుంటూరులో వారి ఆఫీసునందు ది 19-10-64 సాయంత్రము 4 గంటలవరకు తీసుకొనబడును.

పనిపేరు	ధరావతు	కంట్రాక్టుకాలపరిమితి	టెండరు షెడ్యూల్ ఖరీదు సేల్సు టాక్సులేకుండా
(1) నాగార్జునసాగరు కుడికాల్వమీద మై 50/3 (0+7+550)వద్ద అండర్ టన్నల్ నిర్మాణము.	రు. 13,300	12 మాసములు	రు.నయా పై. 18-38
(2) నాగార్జున సాగరు కుడికాల్వ మీద మై 53/6+400వద్ద యల్. క్లాను బ్రిడ్జినిర్మాణము	5,800	12 మాసములు	12-76
(3) నాగార్జున సాగరు కుడికాల్వ మీద మై 53/7+200 వద్ద అండర్ టన్నల్ నిర్మాణము	8,250	18 మాసములు	12-76
(4) -డిటో- మ

గంటల పంచాంగం

శ్రీ క్రోధి సం॥ భాద్రపద శు॥ దశమి 1964 సం॥ సెప్టెంబర్ 16 బుధవారం బు॥ దశమి రా. 8-57; పూర్వాషాఢ ప. 1-28; వర్జ్యం రా. 10-17 ల 12-3 కు.

శు ఏకాదశి సెప్టెంబర్ 17 గురువారం గు॥ ఏకాదశి రా. 10 40. ఉత్తరాషాఢ ప. 3-54; వర్జ్యం రా. 8-12 ల 9-56 కు.

ఆంధ్రపత్రిక

ఒడులెయివి యొనరించిన
నరవర యప్రియము తన మనంబునకగు ం
బొడుంకు నవి సేయకునికి
నరయంగను పరమధర్మపదముల కెల్లన్. (మహాభారతము)

శ్రీ క్రోధి సం॥ భాద్రపద శు॥ దశమి బుధవారం

నాగభూమి

నాగవిద్రోహులు యుద్ధ విరమణకు ఇంతకుపూర్వమేఅంగీకరించారు; ఇప్పుడు శాంతి విషయమై మంతనాలకు ఆహ్వానించారు. ఈ మంతనాలు 21-వ తేదీ అనంతరం ఎప్పుడైనా ప్రారంభం కావచ్చు. ఇందుకు వారి నాయకులు ఇష్టపడ్డారు.

ఈ వ్యవహారంలో గమనించవలసిన ముఖ్యాంశాలు కొన్ని వున్నాయి. సెప్టెంబరు 14-వ జరిగిన ప్రాథమిక మంతనాలు కనీసం మూడురోజులైనా జరుగుతాయని ముందు అనుకున్నారు; కాని మూడుగంటల్లో అన్ని విషయాలనైనా ఉభయవర్గాల మధ్య ఒప్పందం కుదరింది.

పూర్వం నాగవిద్రోహ నాయకులు నాగప్రభువు నాయకులమ మ ను ష్యు లు గా కూడా గుర్తించేవారుకాదు; ఇప్పుడు ఆ నాయకులమ కలుసుకోవాలన్న కోర్కెను వెల్లడిస్తూ ఉత్తరాలు వ్రాశారు. ఈ విషయం విద్రోహులలో కొంత మార్పు వచ్చిందనడానికి కారణంగా కన్పిస్తుంది.

నాగభూమి ముఖ్యమంత్రి శ్రీ షీలు ఆనో ఇటీవల మోకోంగ్ ప్రాంతంలో పర్యటించి, అజ్ఞాతవాసం చేస్తున్న నాగ విద్రోహనాయకులను కొంత మందిని కలుసుకునివచ్చారు. ఆ తర్వాత ఆయన చెప్పినమాట లనుబట్టి చూస్తే, పరిస్థితి అంత విషమంగాలేదని, అంతా పరిష్కారోన్ముఖంగా వున్నదని వ్యక్తం అవుతుంది.

శ్రీ షీలు ఆనో శాంతివ్యవధిని పొడిగించాలన్నారు; అంటే గాక నాగ భూమి లో రాజకీయ పరిష్కారంకంటే గాఢమైన ప్రయత్నం జరగాలని గూడా సూచించారు.

ఈ ప్రయత్నాన్ని భారత ప్రభుత్వం ఈసమస్య ప్రారంభం అయిన దగ్గరనుంచి కొనసాగిస్తూనేవుంది. ఇంకా కొంతకాలం పాటు దాగిన్చడానికి సిద్ధంగా అభ్యంతరమూ వుండదు. నాగభూమి అవతరణ చరిత్రను సమీక్షించే ఎవరికైనా భారత ప్రభుత్వం - సైనికి వికరమన్నుతుంది. సైనికధోరణిలోగాక, రాజకీయమార్గాలలోనే తీవ్రవ్యవహారాన్ని పరిష్కారం చేసుకోవాలని భారతప్రభుత్వం ఉద్దేశిస్తున్నది. అందుచేతనే ఈసమస్య ఇంతకాలం ఆవిధంగా సాగుతూవచ్చింది.

నాగభూమిలో విద్రోహులు చర్యలను అరికట్టడానికి తీసుకున్న సైనిక చర్యలుకూడా అక్కడి శాంతినికోరే జనులిస్తేనే గ్రహించడం అవసరం. నాగప్రాంతపు ప్రజలు ప్రాణమాన ధనాలను సంరక్షించడానికి ఈ చర్యలు కొనసాగుతూ వచ్చాయి. విద్రోహులు రాష్ట్ర కాండను అరికట్టడానికే ఈ చర్యలు అవసరమైనాయి.

నాగవిద్రోహులు ఈ విషయం గ్రహించారనే అనుకోవలసివస్తున్నది. ఆ విధంగా గహించని పక్షంలో, శాంతి సమాలోచనలు జరిపి కూడా లాభం వుండదు. నాగసమస్యను హింసాపద్ధతుల ద్వారా పరిష్కారం చేసుకోవచ్చునని, అందులో విదేశీ సహాయాన్ని కూడా పొందవచ్చునని ఆశించి విద్రోహులు ఇంతకాలం చేసిన ప్రయత్నం దాదాపు విఫలమైపోయింది. ఆ వైఫల్యం సంగతి వారికు ఎక్కువ సమయంలో, వారు ఇప్పుడు ఈ మంతనాలకైనా ముందుకు వచ్చేవారు కారు. కాని ఈ భావం చివరవరకు నిలుస్తుందా అన్నదే ప్రశ్న. చివరవరకు ఇది నిల్చి, నాగభూమిలో శాంతిస్థాపనకు వారు మార్గం వేయగలిగితే, విజ్ఞత ప్రదర్శించుకుంటుంది. అదిగాక పిడిలు పెట్టి, ఏదో కృత్రిమ గాభాన్ని పొందాలని ప్రయత్నిస్తే ఇంతవరకు జరిగిన కృషి వ్యర్థం అవుతుంది.

ఇప్పుడు ఈ విద్రోహనాయకులు శాంతిస్థాపన మంతనాలలో పాల్గొనడానికి సిద్ధపడి ముందుకు వస్తున్నారు; సెప్టెంబరు 21 తర్వాతి ప్రారంభమయ్యే మంతనాలు జయప్రదంకావడం, కాకపోవడం-అంతా వారిమీదే ఆధారపడి వుంటుంది. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని విద్రోహ నాయకులు నాగ భూమి లో శాంతికి, రాజకీయపరిష్కారానికి, తద్వారా నాగ ప్రజల సుఖశాంతులకు, దారితీయగలపరిస్థితి ఏర్పడేందుకు దేశ ఈశాన్య సరిహద్దులు సురక్షితమై వుండేందుకు పూనికవహించి పనిచేయగలరనే ఆశిస్తున్నాము.

వైద్య, ఆరోగ్య సహకార సంఘం

డా॥ రామకృష్ణరావు అధ్యక్షతను ఏర్పాటు

హైదరాబాద్, సెప్టెంబర్ 14: డాక్టర్ బి. రామకృష్ణరావు అధ్యక్షులుగా వైద్య, ఆరోగ్య సహకారసంఘం ఏర్పడింది. దీనికి శ్రీ జనార్దనరావు దేశాయి ఉపాధ్యక్షులుగాను, శ్రీ శ్రీనివాసరావు లిజిటిమేట్ కార్యదర్శిగాను ఎన్నుకోబడినారు.

ముందుగా సభ్యులకు ఉత్తరోత్తరా పాలనకు వైద్యసహకారం సమకూర్చుటకుగాను ఈ సంఘం ఏర్పడింది.

ముఖ్యమంత్రికి తెలుగు హరిజనుల విజ్ఞప్తి

మద్రాస్, సెప్టెంబర్ 15: కార్పొరేషన్ ఎన్నికలకు 30 సంవత్సరాలక్రింద ఇట్టిశిక్షను వారికి విధించాలని కోరుతూ భారతహరిజన నివాసంఘంతరఫున బకింగ్‌హామ్ కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలంకు 12వ తేదీన కలుసుకొని విన్నవించారు. సంఘం అధ్యక్షుడు శ్రీ బి. తిరుపాల్, అధ్యక్షుడు శ్రీ ఉ. నరసింహులు ప్రధాన కార్యదర్శి శ్రీ సి. నాథ్. అంకయ్య రాయబారవర్గంలో వున్నారు.

కార్పొరేషన్ పనివారి బిడ్డలలో చదువుకున్న వారికి ఉద్యోగాలు సరిగా ఇవ్వాలని కూడా విజ్ఞప్తిద్వారా వీరు ముఖ్యమంత్రిని కోరారు.

ఆయూబ్‌కు రష్యా ఆహ్వానం

కరాచి, సెప్టెంబరు 14: రష్యాప్రభుత్వానికి అధ్యక్షుడు శ్రీ అయూబ్‌ఖాన్‌కు రష్యన్ ఆహ్వానించినట్లు నేడిక్కడ అధికారిత్వా ప్రకటించబడింది.

పాక్ అధ్యక్షుడు ఈ ఆహ్వానాన్ని 'సంతోషం'తో అంగీకరించారని ప్రకటన తెల్పింది. అయితే రష్యా ఎప్పుడు వెళ్లేది అన్నాయం ప్రకటిస్తారు.

'పోలీస్ పతకాలు'

బెంగుళూరు, సెప్టెం 15: మైసూరు రాష్ట్ర రిజర్వుపోలీస్ దళానికి చెందిన జమేదార్ గంగన్న బసప్ప లింగదళ్లికి, నాయక్ పన్న పీలప్పలు 'పోలీస్ పతకాల' బహుమతులకు రాష్ట్రప్రభుత్వం అనుమోదించారు.

1963 అక్టోబర్ 16 న నాగిరెడ్డిపాలెం లో పాలిటిక్ సందర్భంలో శాంతిభద్రతలు కాపాడినందుకు ఈ పోలీసు పతకాలు వారికి బహూకరించ బడుతున్నవి.

స్వర్గీయ శ్రీ గూడూరు రామచంద్రుడు



మనదేశంలో ప్రతి పట్టెటూరుకు ఒక నూరుపల్లి ఉన్నది. "అది హరిజనులు" అందులో ఉంటారు. వూరిలో ఉండేవారు అది మాంత్రులలో, పాలపల్లిలో ఉండేవారు. అది ఆంధ్రులో తేల్చవలసినది చారిత్రక పరిశోధకులు. కాని అది ఆంధ్రులు "హరిజనులు"గా మారి సదివుంది దృష్టిని ఆకర్షించి, అందుకు పెద్ద ఎత్తున ఉద్యమం ప్రారంభమయినాటికి ఈ 'హరిజనులు' మూలవాళ్లుగా గ్రామస్థులచేత వెలివేయబడి దూరంగా మాలగూడెంలోనే ఉండిపోయారు.

రెండవ రవుండ్ టేబిల్ సభకు నిమ్నజాతి ప్రతినిధులుగా వెళ్లిన డాక్టర్ అంబేద్కర్, ప్రభృతులు నిమ్నజాతులకు ప్రత్యేక నియోజకవర్గాలు ఏర్పరచి ఇవ్వవలసినదిగా బ్రిటిష్ వారిని కోరారు. దానిని గాంధీజీ తీవ్రంగా వ్యతిరేకించారు. అయితే, కమ్యూనల్ ఎవార్డు రానేవచ్చింది. దానిని నిరసిస్తూ సుంత్రి మాగ్డొనాల్డ్‌కు తెలియపరచి, గాంధీజి 19-32 సెప్టెంబరు 26వ తేదీన ప్రాయోపవేశం ప్రారంభించారు. దానితో ఆ కమ్యూనల్‌ను బ్రిటిష్ ప్రభుత్వం ఎత్తివేసింది. అక్టోబరు ఏడవ తేదీన సప్రూ, జయకర్, అంబేద్కర్, సరోజిని, రవీంద్ర కవీంద్రుల సమక్షంలో గాంధీజీ ఉపవాస దీక్షను విరమించారు.

మేధావులకు, దేశానికి ఇంతకలవరపాటును కలిగించే విధంగా దేశంలో వర్ణద్వేషం ప్రబలింది. పూనాలో ఒక ప్రముఖవర్గం మరి కొన్నివర్గాల పీడనకు తాడనకు బలయింది. ఈనాడు అమెరికాలో నీగ్రోలకంటే ఆనాడు మనదేశంలో ఈ వర్గంవారు నికృష్ట జీవితం గడిపారు. నైత్యంగా వెలివేయబడ్డారు.

అయితే, ఒకనెలనుంచి ఇంత ఘోరం జరుగుతూ ఉన్నా, రెండవ వేపునేల దురంతాన్ని ప్రదర్శిస్తూ మాలలూ, మనుసుగులేనని, నాటా అందరిలో ఒకరేనని సంస్కారదాయకులు ఉద్యమాలు నడుపుతూనే వచ్చారు.

బౌద్ధమతం, శ్రీవైష్ణవమతం, 12వ శతాబ్దంలో వైష్ణవ మతంకూడా అస్పృశ్యతా నివారణకు బోధించాయి. దేవాలయాలలో పూజారులుగా హరిజనులను నియమించాలని దేవదాసు— ధర్మదాయ మంత్రిణిగా ఉన్నప్పుడు శ్రీ మతి సదాలక్ష్మి అన్నారు. వారికి తెలియదేమో కాని పూర్వం తిరువరూరు తాలూకా ఉప్పిలూరు దేవాలయాలలో అర్చకులుగా హరిజనులే పనిచేశారు. 'మాల దాసరు'లకు సంఘంలో ఎప్పుడూ విలువ ఉన్నది. అయితే, అది సమ్రతం.

అది ఆంధ్రులకు గాంధీజీ పెట్టిన పేరు 'హరిజనులు', వారు పెట్టిన పత్రిక పేరు 'హరిజన్'. 1940 ఆగస్టు 18వ తేదీన రమ 'హరిజన్' పత్రికలో గాంధీజీ 13 భాగాలుగల కాంగ్రెస్ నిర్మాణ కార్యక్రమాన్ని ప్రకటించారు. వాటిలో ముఖ్యమైన నిర్మాణ కార్యక్రమ సూత్రం హరిజన సేవ.

గాంధీజీకంటే ముందే ఆంధ్రదేశంలో హరిజన సేవ, అస్పృశ్యతా నివారణ కృషి జరిగింది. వీరేశలింగంపంతులుగారు, చిలకమర్తి లక్ష్మీనరసింహం పంతులుగారు అది ఆంధ్రులకు పాటశాలలు నిర్వహించారు. పిఠాపురం మహారాజావారి కళాశాలలో అది ఆంధ్రులకు స్థానమిచ్చారు. రఘుపతి వెంకటరత్నం నాయుడుగారు హరిజన బాలికలను చేరదీసి, పెంచి పెద్దవారిచేసి, విద్యా బుద్ధులు చెప్పించి జీవనపథం చూపారు. ఉన్నవ లక్ష్మీనారాయణ, కాశీనాథుని నాగేశ్వరరావు, అయ్యదేవర కాళేశ్వరరావు, దగ్గిరాల సూర్యప్రకాశరావు, వెల్లంకి కృష్ణమూర్తి, బవతుల్ల, నారాయణరావు, తల్లప్రగడ ప్రకాశరాయుడు, మంగిపూడి వెంకటశర్మ, స్వామి నారాయణానంద, చెరుకువాడ వెంకట నరసింహం, పొదర్లపల్లి రామచంద్రరావు, నల్లపాటి పానుమంతరావు, రాయసం వెంకటశివుడు, ఘంటసాల నీలకాంతమశర్మ, వీరవల్లి గోపాల కృష్ణయ్య, మాగంటి బాపినీడు, వేమూరి రాంబాబు, ప్రభృతులెందరో హరిజనోద్యమంలో ప్రముఖస్థానం వహించి దీనజన మానవాళికి మహత్తర సేవ చేశారు. ఈ మహనీయులేకాక మరెంతో మహోన్నత వ్యక్తులు ఈ హరిజనోద్ధరణకై తమ సర్వస్వాన్ని సమర్పించిన వారున్నారు. వారే శ్రీ గూడూరు రామచంద్రుడుగారు.

జీవితాంతం నిరాశతో, నిస్పృహలతో, అవేదనతో నలిగి నలిగి విసుగు చెందినా, వేసారినా, ఉద్యమంపై ఆశను హృదయంలోని ఆశేశ్వాన్ని కోల్పోని ఉన్నత శ్రేణి సంస్కర్త శ్రీ గూడూరు రామచంద్రుడుగారు.

హరిజనోద్ధరణంలో వారికి గల అచంచలదీక్ష, అందుకై వారు పర్విన నిరంతర కార్యభారం మరువలేనిది, మరువరానిది. తన ఆశయ సాధ్యతకు ఎక్కడ ప్రతిబంధకం కలుగుతుందోనని ఆజన్మ బ్రహ్మచారిగానే ఉండిపోయిన నిష్కాగక్షి ఆయన. పన్మా వాలకు, కోలాహలాలకు దూరదూరంగానే ఉన్న అతి నిరాడంబరుడు ఆయన. హరిజనోద్ధరణం ఉద్యమం విస్తృతరూపకి తమ కున్న అస్తిపాస్తులన్నిటిని వెచ్చించి నిరుడిగుండెలు 16 నుంచి 34 జనవరి నాల్గవ తేదీవరకు మహాత్ముడు ఆంధ్రదేశంలో హరిజన యాత్రచేశాడు.

1920లో విజయవాడ కనకదుర్గ ఆలయంలోకి హరిజన ప్రవేశానికి రామచంద్రుడుగారు నాయకత్వం వహించారు. ఈ సంఘటనలో సనాతనులు, పూర్వాచార పరాయణులు మరీ రెచ్చిపోయి వారిని ఆర్థికంగా, మానసికంగా అనేక విధాల హింసించారు. అయినా రామచంద్రుడుగారు ఏమాత్రం చలించలేదు.

వీరేశలింగం పంతులుగారిని పిలిపించి సాంఘిక పునరుద్ధరణ సభను గుడివాడలో జరిపించి ప్రజలను చైతన్యవంతులుగా, సంస్కారధనులుగా చేయ యత్నించారు.

ఆంధ్రదేశ లో ప్రప్రథమంగా కో-ఆపరేటివ్ ఫెడరేషను స్థాపించి ఆ సంఘం తరపున కొంతకాలం ఒక పత్రికనుకూడా నిర్వహించారు. గాంధిజీ అసహాయోద్యమానికిఇచ్చిన పిలుపును అందుకుని వారి గృహాన్నే కార్యక్షేత్రంగా మార్చారు.

గుడివాడ స్వగృహంలో, స్వంత ఖర్చులో వారు 1942లో ప్రమూరి, శిశు సంరక్షణాలయాన్ని స్థాపించారు. అయితే, అసుపత్రిలో పనిచేయడానికి కార్యదృష్టి, మానవసేవా స్వభావంగల డాక్టర్లు దొరకడమే కష్టమైంది.

1934 ఏప్రిల్‌లో శాసనోల్లంఘనను గాంధిజీ తాత్కాలికంగా నిలిపివేశారు, పట్నాలో మే నేలలో జరిగిన అఖిలభారత కాంగ్రెసు కమిటీ రాబోయే ఎన్నికలలో తన అభ్యర్థులను పోటీ పెట్టాలని తీర్మానించింది. జూన్‌నెలలో కాంగ్రెస్‌పార్టీపై ఉన్న నిషేధాన్ని బ్రిటిష్ ప్రభుత్వం తొలగించింది. ఆగస్టు వాల్గవ వారంలో కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు ప్రధాన కార్యదర్శి బులాభాయి దేశాయి ఆంధ్రరాష్ట్రంలో అసెంబ్లీ అభ్యర్థులను ఎన్నిక చేయడానికై కేంద్ర సంఘం తరపున విజయవాడ వచ్చాడు.

ఆ ఎన్నికలలో అఖిలభారత రాజకీయాలకంటే స్థానిక హరిజనోద్యమమే ప్రధాన సమస్య అయింది. ఈ సందర్భంలో అభ్యర్థిగా శ్రీ రామచంద్రుడుగారి పేరు వినవచ్చింది. అయితే అందుకు అంగీకరించలేదు. అప్పటి రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులుగా ఉన్న దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావుపంతులు గారివే కృష్ణా, గోదావరి జిల్లాలకు అసెంబ్లీ అభ్యర్థిగా కాంగ్రెసు పక్షాన నిలిపారు. వారిని హృదయపూర్వకంగా బలపరిచారు రామచంద్రుడుగారు. నాగేశ్వరరావుగారు గెలిస్తే, తన ఉద్యమమే నెగ్గినట్టు కాగలదని, వారి తరపున ప్రచారం చేశారు. 'సనాతన ధర్మపక్షం' వారు శ్రీ షమూరి సుబ్రహ్మణ్యంశాస్త్రిగారిని పోటీపెట్టారు. నాగేశ్వరరావుగారికి 32 వేల ఓట్లు— ఆ ఎన్నికలలో భారతదేశంలో మరెవరికీ రానిన్ని ఓట్లు—వచ్చాయి. శాస్త్రిగారికి 12 వందల వోట్లు రాగా డిపాజిట్‌ను కోల్పోయారు. అంటే ఆంధ్రావని హరిజనోద్యమంలో పురోగమించినట్లు స్పష్టమైంది. ఇది, రామచంద్రుడుగారి నైతిక ఎన్నిక..

1942 నాటికి ఆంధ్రదేశంలో శాసన సభ్యులుగా 12 మంది, పార్లమెంటరీ కార్యదర్శిగా ఒకరు హరిజన అభ్యర్థులు పనిచేశారు. అంటే అది రామచంద్రుడు వంటి హరిజనోద్యమ, పితామహుల అవిరళ కృషి ఫలితమేనని తేటతెల్లం కాగలదు.

శ్రీ గూడూరు రామచంద్రుడుగారు విజయవాడ కోపరేటివ్ కార్యాలయంలో జరుగుతున్న అక్రమాలకు విరసనగా ఆ రోజులలోనే ఆ కార్యాలయంవద్ద నిరశన వ్రతంపూని 67 రోజులు ఉపవాసమున్నారు. ఆ సంస్థరోని అరాచకం చక్కబడగా 68 వ రోజున ఉపవాస దీక్షను విరమించారు. అయితే, వెంటనే జబ్బుపడ్డారు. విశాఖ ఆసుపత్రిలో ఎనిమిది నెలపాటు ఉండవలసివచ్చింది.

1952లో మరల వారు ఉపవాసం చారు. ఈ ఉపవాసం 92 రోజులపాటు చేశారు. ఆపరిరోలేకుండా ఇంతకాలం బ్రతకడం వైద్యశాస్త్రానికే పరిశోధనాత్మకమైంది. స్టాన్లీ మెడికల్ కాలేజి సిబ్బంది ఈ నిరశన దీక్షను తమ ప్రయోగాలలో భాగంగా చేసుకున్నారు. 'జర్నల్ ఆఫ్ మెడికల్ రిసెర్చ్'లో డాక్టర్ కుటుంబయ్యగారు ఒక వ్యాసమే వ్రాశారు. ఈ దీక్షా విరమణానంతరం రెండు సంవత్సరాలకుగాని వారు కోలుకొనలేదు.

1957లో మరల— మూడవసారి— 62 రోజులు ఉపవసించారు. అయితే పరిస్థితులు విషమించటం, అప్పులు బలవంతం చేయడంతో ఆ దీక్షను విరమించారు. పరోక్ష భారంచే అప్పటికే వారు మన స్థిమితాన్ని కోల్పోయారు. హైదరాబాద్ మెంటల్ ఆసుపత్రిలో కొన్నాళ్లపాటు ఉన్నారు. అయినా, మెదడుకు స్వస్థత చేకూరకపోవడంతో గుడివాడకు వచ్చేశారు.

వారికి అప్పులు, అయినవారు వారి అన్నగారి పుత్రులు డాక్టర్ గూడూరి వెంకటబలంగారు కేంద్ర వ్యవసాయశాఖ ఉన్నతాధికారిగా ఢిల్లీలో ఉన్నారు.

శ్రీ గూడూరు రామచంద్రుడుగారు తమ 83వ ఏట ఆగష్టు 15వ తేదీన గుడివాడలో దివంగతులయారు.

రామచంద్రుడుగారు హైదరాబాదులో ఆసుపత్రిలో చేరేముందే వారు వ్యవస్థాపించిన సేవాశ్రమాన్ని, ఆసుపత్రిని గుడివాడ మునిసిపాలిటీకి ఇచ్చివేశారు.

--పూర్ణచంద్రరావు.]

నాల్గవప్రణాళిక లక్ష్యాలు తగ్గించటానికి యత్నం

ప్రభుత్వంపై ప్రతిపక్షాల ఆరోపణ: అవిశ్వాస తీర్మానంపై లోక్‌సభ చర్చ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 14:

స్వర్గీయ ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ వ్యవస్థీకరించిన విధానాలనుంచి ప్రభుత్వం తిరోధానం పొందుతున్నదని పలువురు ప్రతిపక్షసభ్యులు నేడు లోక్‌సభలో దుయ్యబట్టారు.

అవిశ్వాసతీర్మానంపై లోక్‌సభలో నేడు తిరిగి చర్చ ప్రారంభమైనప్పుడు మితవాద కమ్యూనిస్టువర్గం నాయకుడు శ్రీ హెచ్. ఎన్. ముఖర్జీ ప్రతిపక్షాలదాడిని బారుచేస్తూ ప్రభుత్వం, సామ్యవాదంనుంచి తిరిగిపోయినట్లు ఆరోపించారు.

ప్రధానమంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి రెండురకాల వ్యక్తిత్వాన్ని ప్రదర్శిస్తున్నారనీ. శ్రీ నెహ్రూ ఆమోదించిన నాల్గవ ప్రణాళిక లక్ష్యాలను తగ్గించే ప్రయాదం గోచరిస్తున్నదనీ శ్రీ ముఖర్జీ ఆరోపించారు.

ఈ అవిశ్వాస తీర్మానాన్ని స్వతంత్రపార్టీ బలపరచనప్పటికీ, ఇటూ బయటా గూడా ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను యీ పార్టీసభ్యుడు శ్రీ ఎ. కే. దేవ్ గట్టిగానే విమర్శించారు.

ఈ అంశంపై ప్రతిపక్ష సభ్యులలో కలిసి చర్చలో పాల్గొన్న ప్రముఖ కాంగ్రెస్‌పార్టీ సభ్యులలో శ్రీ హెచ్. సి. మజుందార్, శ్రీ కె. హనుమంతయ్య ఉన్నారు. వీరు శ్రీ శాస్త్రి ప్రభుత్వం సాధించిన విజయాలను విస్తరించారు.

అవినీతి నిర్మూలించటంలో విఫలమైనందుకు ప్రతిపక్షసభ్యులందరూ ముక్తకంఠంతో ప్రభుత్వాన్ని విమర్శించినా, అంతర్జాతీయ సమస్యలను వ్యవహరించటంలో, కమ్యూనిస్టు, స్వతంత్రపార్టీల మధ్యగల నిభేదాలున్నప్పటంగా గోచరించాయి.

సైనిక సహాయాన్ని సమర్థించటానికి పాశ్చాత్యులతో తిరిపోవలసినదగా శ్రీ పి. కె. దేవ్ (స్వతంత్ర) కోరగా, విదేశీ సహాయానికి సంబంధించిన విధానాన్ని శ్రీ ముఖర్జీ (కమ్యూ) విమర్శించారు. విదేశీ స్వైగేలు పిట్టబడిని భారతదేశానికి అప్పనిపట్టంలోని బాటత్వాన్ని ఆయన శంకించారు.

శ్రీ హనుమంతయ్య ప్రతిపక్షాల ఆరోపణలను తూరుపారలు పట్టుతూ, స్వర్గీయ శ్రీ నెహ్రూను, మన ఆర్థిక అభ్యుదయ పితగా అభివర్ణించారు. గత 17 సంవత్సరాలుగా అనుసరింపబడుతూ వచ్చిన విధానాలకు మనము కట్టుబడి ఉన్నామన్నారు.

శ్రీ హెచ్. పి. మజుందార్ మాట్లాడుతూ వ్యవసాయానికి ప్రాధాన్యాన్ని శ్రీ నెహ్రూ హయాములోనే యివ్వటం జరిగిందనీ, వ్యవసాయము, పరిశ్రమలు, యీ రెండిటి మధ్య తుల్యస్థితిని సాధించటంలో శ్రీ శాస్త్రి సవ్యంగానే వ్యవహరిస్తున్నారని తెలియజేశారు.

కాంగ్రెస్‌తో మితవాద కమ్యూనిస్టుల పొత్తు?

కేంద్రంలో కాంగ్రెస్‌తో పొత్తుకు కమ్యూనిస్టుపార్టీ మితవాదవర్గంవారు యత్నిస్తున్నారని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఆర్. కె. ఖాదిల్‌కర్ ఆరోపించినప్పుడు సభలో రభస చెలరేగింది.

ఈ ఆరోపణను శ్రీమతి రేణూచక్రవర్తి సవాలుచేయగా, తనవాదానికి లిఖితపూర్వమైన దాఖలా ఉన్నదనీ, సమయంవచ్చి అప్రతాలను సభముం దుంచుతానని శ్రీ ఖాదిల్‌కర్ తెప్పారు.

వ్యవసాయానికి ప్రోత్సాహం యివ్వి, ధరలను అదుపు చేయవలసిన ఆవసరాన్ని ఉభయపక్షాలవారు అంగీకరించారు. ఈ విషయాల్లో సత్వరచర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రతిపక్షాల 'అవకాశవాదాన్ని' శ్రీ అన్సార్ హర్వానీ (కాం—యుపి) తెగనాడారు.

రాజ్యాంగంలో నూచించిన విధంగా హిందీని దేశఅధికారభాష చేయనందుకు శ్రీ ఎం. ఎస్. అనే (ఇండి) నుపోద్మా ప్రభుత్వాన్ని విమర్శించారు.

శ్రీ బకర్ అలీ మీర్జా (కాం — ఆంధ్ర) మాట్లాడుతూ, కాశ్మీర్ సమస్యపై శ్రీ జయప్రకాశ్ నారాయణ్ వైఖరిని తీవ్రంగా విమర్శించన్నారు.

ఈ అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించటంలో ప్రతిపక్షాలు, జాతీయ శ్రేయస్సును గురించి ఆలోచించలేదని శ్రీ ఎ. సి. శుక్లా (కాం—మధ్యప్రదేశ్) తెలియజేశారు.

"ఆచార్య హీరన్ ముఖర్జీకి కమ్యూనిజమ్ కావాలి. శ్రీ దండేకర్‌కు కాపిటలిజమ్ (పెట్టుబడిదారీ విధానం) కావాలి. ఇలాంటి త్రిశంకు శక్తులు బోనుమీ జయప్రదం కావటం ఎట్లా సాధ్యం." అని శ్రీ ఏ. పి. శర్మ (కాం—బీహార్) ప్రశ్నించారు.

రాజధానిలో సమ్మె పరిస్థితి

మహదేవ్ సింగ్ ప్రభృతుల అరెస్టు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 15: దౌరకరణ నిబంధనలక్రింద ప్రభుత్వము ఇవాళ ఉపాధ్యక్షుడు శ్రీ మహదేవ్‌సింగ్, మరో అయిదుగురు కార్మికులను నిర్బంధములోకి తీసుకున్నారు.

నాయకులు లేకున్నా అయినప్పటికీ సమ్మె జయప్రదమైనదని చెప్పవచ్చు. దాదాపు కార్మికులంతా పనిలోపోలేదు. సమ్మెదారులు సచివాలయంనుండి బయటకువెళ్లే గేటువద్ద సమావేశమైనారు. పోలీసులు నెరవేరేదాకా పోరాటమును సాగించవలసిందిగా కార్మిక నాయకులు వారిని ఉద్బోధించారు.

సమ్మె ప్రశాంతముగా సాగుతున్నట్లు ఒక ఉన్నతాధికారి తెలియజేశారు.

ప్రత్యేకము నిర్వర్తక్తి స్థానాలను, వాటర్‌వర్క్సును నుండి పోలీసులు, ఇతర ఉన్నతాధికారులు నిర్వహిస్తున్నారు. ఇ. యం. ఇ. కేంద్రమునుండి సిబ్బంది కొంతమంది దరిమిలా వెళ్ళిపోయారు. వారికేమను వినియోగించుటకుగాను భారతప్రభుత్వమునుండి ఇంకా అనుమతి రావలసివుంది.

ఇవాళ ఉదయం 10 నుంచి ప్రారంభమైన సమ్మె సందర్భమున ఈ అరెస్టు జరిగింది.

యూనియన్ ఆఫీసాంపరము 4 వేలమంది కార్మికులు సమ్మెను ప్రారంభించారు. విస్తృతముగా పోలీసు బందోబస్తు చేయబడింది. వాటరువర్క్సును, విద్యుత్శక్తి స్థానాలను సాయుధ పోలీసులు కావలాకాస్తున్నారు. సమ్మె చేస్తున్నట్లు వెల్లడించే నిమిత్తము సమ్మె దారులలో కొందరు బడ్జీలను ధరించారు.

లేఖలు

విశాఖపట్నం ఉక్కుఫ్యాక్టరీ

ఆర్యా, ఆంధ్రదేశానికి సంబంధించిన అనేక ముఖ్య విషయాలలో ఆంధ్ర నాయకులు చీకట్లో ఉండిపోయి, వ్యవహారాలు శృతిమించిపోయి, చేయిదాటి పోయాక అన్యాయం జరిగి పోయిరడంటూ ప్రజలతో పాటు ఆందోళన చేస్తూఉండడం ఇటీవల అనేక విషయాలలో స్పష్టంగా వెల్లడి అవుతోంది. ఆంధ్రరాష్ట్రం వచ్చిన నాటినుంచీ ఇటు కేంద్రప్రభుత్వం ద్వారానూ, అటు పొరుగు రాష్ట్రాలవారి ద్వారానూ జరుగుతూ వచ్చిన అన్యాయాలకు తోడు నేడు విశాఖపట్నం ఉక్కు ఫ్యాక్టరీ తతంగం ఒక ముఖ్య ఉదాహరణగా తీసుకోవచ్చు.

విశాఖలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం విషయంలో అధికారిత్వా కేంద్రంనుంచి వస్తున్న ప్రకటనలు గమనిస్తూవుంటే, దక్షిణదేశంలో మూడు ఉక్కు ఫ్యాక్టరీలు నిర్మిస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించినది లగాయతూ నేటివరకూ తెరవెనక ఎంతతతంగం జరిగిందో రాను రాను బయటపడుతోంది. దక్షిణదేశంలో నెలకొల్పదలచిన మూడు ఫ్యాక్టరీలలోనూ సేలం గురించి "తుది రిపార్టు" తయారుఅయి కేంద్రానికి అందినట్టూ, పోస్టుగురించి "ప్రాథమిక రిపోర్టు" మాత్రమే తయారు అయి, "తుది రిపోర్టు" రావలసి ఉండని విశాఖగురించి ఇంకా "ప్రాథమిక రిపోర్టే" అందలేదని ఉక్కుశాఖ అధికారి తెలియచేసినట్టు ప్రకటించబడింది. విశాఖగురించి నివేదించమన్న ఈ ప్రాథమిక రిపోర్టులో "అయిదవ ప్రణాళికలో విశాఖలో ఫ్యాక్టరీ నెలకొల్పే అవకాశాల గురించి "నివేదించబడుతుందిట! (ప్రస్తుతం మనం మూడవ ప్రణాళికలో ఉన్నాం!) ఈ అధికారి ప్రకటించిన ఈ విషయాలు సరికావని శ్రీ సంజీవ రెడ్డిగారుకాని, మరొక ఉన్నత అధికారికాని నేటివరకూ ఎక్కడా ప్రకటించలేదు. సేలం ఫ్యాక్టరీగురించి "తుది రిపోర్టు" అందిపోయింది కనుకా, అన్ని విషయాలూ సర్వాసుకూలంగా ఉన్నాయి కనుక మిగతా రెండు ఫ్యాక్టరీల విషయం ఆలావుంచి, సేలం ఫ్యాక్టరీ నిర్మాణ కార్యక్రమంలోకి దిగడానికి తక్షణం అనుమతి మంజూరు చేయాలని కేంద్రాన్ని మద్రాసు వత్తిడి చేస్తున్నది. ఈనాడు బయటికి వచ్చిన ఈ విషయాలు లన్నీ పరిశీలించినూస్తే, ఉక్కు ఫ్యాక్టరీల నిర్మాణంలో తెరవెనక ఎంత భాగోతం జరిగిందో, ఇంత తతంగం జరుగుతున్నా కూడా ఆంధ్రనాయకులు ఎలా చీకట్లో ఉన్నారో విశదం అవుతోంది. పరిస్థితులు ఇంత విషమించేవరకూ కేంద్రంలోని ఆంధ్ర నాయకులూ, పార్లమెంటుసభ్యులు, ఆంధ్ర ప్రభుత్వ నాయకులూ ఏమిటి చేస్తున్నారో వూహకి అందని విషయం.

ఇది ఇలా ఉండగా నూతన ప్రధాని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి ఒక ప్రకటన చేస్తూ, "వెంటనే ఫలితాలు అందే జరిశ్రమలు మాత్రమే ప్రస్తుతం నెలకొల్

సేద్యపు ప్రాజెక్టులకు అదనపు నిధులకై కేంద్రానికి విజ్ఞప్తి

చీఫ్ ఇంజనీరు శ్రీ మల్లారెడ్డి వెల్లడి

(ఆంధ్రపత్రిక విలేఖరి) హైదరాబాదు, సెప్టెంబరు 14:

"తృతీయ ప్రణాళికలో నుంజూరుచేసిన సొమ్ములకు అదనంగా రాష్ట్రప్రభుత్వానికి ఈ ఏడాది రు. 177 లక్షలు, వచ్చే ఏడాది మరో రు 111 లక్షలు అవసరమని రాష్ట్రప్రభుత్వం కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారికి విజ్ఞప్తిచేసింది. ఈమధ్య పెన్నారు రెగ్యులేటర్ దక్షిణశాల్వను ఈ ఏడాది సెప్టెంబరు ఆఖరురోజుల్లో ఎప్పటో ఒకప్పుడు పనిచేయించాలనుకుంటున్నాం. ఈ కాల్వద్వారా సుమారు 16,500 ఎకరాలను సేద్యంచేసే శక్తిని సృష్టించాం," అని ఇరిగేషన్ చీఫ్ ఇంజనీరు శ్రీ పి. టి. మల్లారెడ్డి 'ఆంధ్రపత్రిక' ప్రతినిధితో జరిపిన ప్రత్యేక గోష్ఠిలో వెల్లడిచేశారు.

ఉత్తరకాల్వ విషయంలో 13,500 ఎకరాల పూర్తి సేద్యశక్తి సృష్టింపబడింది. అదనపు నిధులు లభ్యమైతే, ఆ కాలాల పరిస్థితులనుబట్టి 1965-66 లో సుమారు 40,000 ఎకరాలనుండి 50,000 ఎకరాల వరకు సేద్యం చేయవచ్చునని శ్రీ మల్లారెడ్డి తెల్పారు.

ఆయన కంకా యిలా చెప్పారు:

1966 జూలైనాటికి తుంగభద్ర దనీటిని వదిలినప్పుడు సుమారు 1,00,000 ఎకరాలను సేద్యంచేసే శక్తిని సృష్టించవచ్చును. ఎత్తుర్ప్రణాళిక మొదటి ఏడాది ఆఖరుకు 1.19 లక్షల ఎకరాలపూర్తి ఆయకట్టు ప్రాంతాన్ని సేద్యంక్రిందికి తేవచ్చును.

భారతప్రభుత్వం తుంగభద్ర ఎగువకాల్వ మొదటిదశ నిర్మాణానికి మంజూరుచేసిన రు13 కోట్లలో పనవాటా రు 1043 లక్షలు ఆంధ్రప్రాంతానికి రు 653.80 లక్షలు, తుంగభద్ర బోర్డుప్రాంతానికి రు 389.20 లక్షలు-ద్వితీయ ప్రణాళికలో ఆంధ్రప్రాంతంలో రు 111.51 లక్షలు, బోర్డుప్రాంతంలో రు. 111.32 లక్షలు మొత్తం రు 222.83 లక్షలు ఖర్చుపెట్టాం.

"తృతీయప్రణాళికలో బోర్డుప్రాంతంలో మావాటా ఖర్చునుకలుపుకొని రు 1005.90 లక్షలను కేటాయించారు. ఇందులో మొత్తం రు 578.30 లక్షలను ఖర్చుపెట్టాం. రు 13 కోట్ల మొదటిదశ నిర్మాణంలో ఆంధ్రప్రాంతం పనులకు కొత్త అంచనాను తయారు చేసుకున్నాం. ఇప్పటి ఖర్చు పులిచెందల పథకాన్నికూడా చేరిస్తే రు 1180 లక్షలకు వస్తున్నది.

"తుంగభద్ర బోర్డుకూడా తనకు అప్పగించబడిన పనులకు కొత్త అంచనా తయారు చేసింది. ఇప్పటి ఖర్చు రు 850 లక్షలకు వస్తున్నది. ఇదివరలోని అంచనా రు 598.80 లక్షలు. కొత్త అంచనాలో మావాటా రు 552.50 లక్షలు. అందువల్ల ఈ కొత్త అంచనాప్రకారం ఆంధ్రప్రభుత్వం భరించవలసిన ఖర్చు రు 1180 లక్షలు, రు 552.50 లక్షలు కలుపగా వచ్చిన మొత్తం. ఇది రు 1732.50లక్షలు ఇందులో 1963-64 లఖరుకు రు 801.13 లక్షలు ఖర్చుపెట్టాం. మొదటి దశ నిర్మాణం పూర్తికావటానికి మిగతా రు 931.37 లక్షలు ఖర్చుపెటు కోవాలి. బోర్డుప్రాంతంలో మావాటా ఖర్చుకు కేటాయించిన రు 85 లక్షలు చాలవని, దానిని రు. 98.36 లక్షలకు పెంచాలని బోర్డు అధికారులుకోరారు. వారు తమ నిర్మాణాలను 1966 జూలైనాటికి పూర్తి చేస్తామంటున్నారు కాబట్టి మేము కూడా ప్రధాన కాల్వపై మావనులను త్వరితగతిని సాగించాలి.

"ఈ ఏడాది, వచ్చే ఏడాది ఇంతవేగంగా పనులు చేయకపోతే ఎగువకాల్వ నిర్మాణం పూర్తి అయి, 1966 జూలైనాటికి తుంగభద్ర నీటిని అందుకోవటానికి సిద్ధంగా ఉండటం సాధ్యంకాదు.

"ఈ ఏడాది జూలైవరకు రు 80 లక్షలు ఖర్చుపెట్టాం. ప్రభుత్వం ఎడిమిది స్క్రేపర్లు, ఆరుబుల్‌డోజర్లకు ఆర్డరు ఇచ్చింది. సెప్టెంబరులో అవి రవాణా కావచ్చునని అనుకుంటున్నాం. యంత్రాలు దేశంబయటనుంచి తెచ్చేటప్పుడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం. అదనపు సొమ్ము మంజూరైతే పనులను ఇంతవేగంగా జరిపించవచ్చును, అనుకున్నవాటికి ఫలితాలను సిద్ధింపగలం.

కరువు భత్యం పెంపకం ఏర్పాట్లు

మజ్దూర్‌సంఘ్ కార్యదర్శి గోవిందాచారి అసంతృప్తి

హైదరాబాదు, సెప్టెంబరు 12: ఎల్కట్రిసిటీ, పి. డబ్ల్యు. డి. కాంట్రాక్టులు, వాటర్ వర్క్స్ హైవేస్, పి. డబ్ల్యు. డి. డిపార్టుమెంటుల కార్మికులకు సెప్టెంబరు నెలనుండి 80 శాతం కరువుభత్యాన్ని ప్రతిపదిక వేతనంలో విలీనంచేస్తే, కరువుభత్యాన్ని రు. 5 లు పెంచుతూ ఇటీవల ప్రభుత్వం చేసిన ప్రకటన ఎంతమాత్రం సంతృప్తిని కల్గించటంలేదని ఆంధ్రప్రదేశ్ మజూరుసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. గోవిందాచారి నేడొక ప్రకటన చేశారు.

మజూర్‌సంఘ కోరుతున్న కోర్కె లివి: కరువు భత్యాన్ని 1—11—1961 నుండి ప్రతిపదిక వేతనంలో విలీనం చేయాలి.

జీవన వ్యయసూచి ఆధారంగా నూరు శాతం పరిహారం ఇస్తూ, కరువుభత్యాన్ని పెంచాలి. లేదా కరువుభత్యాన్ని, జీవన వ్యయసూచితో ముడిపెట్టి విషయపై తుది నిర్ణయం తీసుకునేంతవరకు ఆడ్‌హాక్ ప్రాతిపదికపై రు. 100 ల వరకు వేతనం ఉన్నవారికి నెలకు రు. 15 లు, అపైన రు. 200 వరకు ఉన్నవారికి రు. 20 లు చొప్పున కరువుభత్యాన్ని పెంచాలి.

పైవిధంగా కోరుతూఉండగా ఇదే ప్రభుత్వంక్రింద పని చేస్తున్న ఎన్. జి. వో. లు ఇతర ఉద్యోగులకు కరువుభత్యాన్ని ఏ తేదీ నుండి పెంచారో కచ్చితం ఆ తేదీనుంచైనా కార్మికులకు పెంచకపోవటం కార్మికవర్గాన్ని వంచించటం తప్ప మరేమీ కాదని శ్రీ గోవిందాచారి పేర్కొన్నారు.

సామరస్యాన్ని పాదించటానికి ప్రారంభించిన సమావేశాలు విఫలమైనాయని, అయినప్పటికీ సమ్మె తేదీవరకు సంప్రతింపులకు తలుపులు తెరిచే ఉంచుతామని ఆయన తెల్పారు. ప్రభుత్వానికి గతంలోనుండి కరువుభత్యం పెరుగుదలను ఇవ్వాలనే కోర్కె సమర్థనీయంకాదనిలోస్తే కనీసం ఈ క్రిందటి నైనా ఆలోచించటానికి అంగీకరించాలి:— 1—11—1961 నుండి 80 శాతం కరువు భత్యాన్ని ప్రతిపదిక వేతనంలో చేర్చాలి.

ప్రభుత్వం ప్రకటించిన విధంగా రు. 5 ల ఆడ్‌హాక్ పెరుగుదలను 1964 ఏప్రిల్ 1 వ తేదీనుండి ఇవ్వాలి.

పారిశ్రామిక వివాద చట్టంలోని అంశాల ప్రకారం పరిష్కరిత్వానికొరకు తీర్పుకుదాని అంగీకరించి సమ్మెను తప్పించాలి.

అమెరికా సుప్రీంకోర్టు అసోసియేట్ జస్టిస్ ఆర్థర్ జె. గోల్డ్‌బర్గ్ సెప్టెంబరు 10-వ తేదీన మద్రాసు కన్నెమెరా హోటల్లో పత్రికావిలేఖరుల సుద్దేశించి ప్రసంగిస్తున్న దృశ్యం. ఇండియన్-లా-ఇన్‌స్టిట్యూట్ (మద్రాసురాష్ట్ర విభాగం) కార్యదర్శి శ్రీ వి. సురేశం అమెరికా న్యాయమూర్తికి పత్రికా విలేఖరులను పరిచయం చేశారు.

ప్రభుత్వోద్యోగులలో అవినీతి నిరోధం

రాష్ట్రమంత్రివర్గం నిర్ణయం

(ఆంధ్ర పత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెం 14: ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం యివ్వాళ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అధ్యక్షతను సమావేశమై నెలకు వెయ్యిరూపాయలకు మించిన జీతాలు పుచ్చుకునే ప్రభుత్వాదికారుల అవినీతి వ్యవహారాలను విజిలెన్సు కమీషనరు పరిశీలించి విచారించాలని కమీషనరు విధులను, కర్తవ్యాన్ని నిర్ణయించినది. అవినీతి నిరోధకశాఖ కమీషనరు క్రింద పని చేస్తుంది.

ప్రభుత్వోద్యోగుల శిక్షా వ్యవహారాలను పరిశీలించే ట్రిబ్యునల్ నెలకు 180 నుంచి వెయ్యిరూపాయలు పుచ్చుకునే ఉద్యోగుల అవినీతి వ్యవహారాలను విచారిస్తుంది. మాత్రం ఎనభైరూపాయలకు లోబడిన ఉద్యోగుల అవినీతి వ్యవహారాలను ఆయాశాఖల అధికారులు విచారిస్తారు.

382 మంది దుర్మరణం

సియోల్, సెప్టెంబరు 14: వరదలు, వర్షాలువల్ల సంభవించిన భూపతనాల మూలంగా దక్షిణకొరియాలో ఎట్లాలేదన్నా 382 మందిదాకా మరణించినట్లు తెలుస్తున్నది.

ఒక్క సియోల్‌లోనే 70 మందికిపైగా మరణించారు. క్యుంగిరాష్ట్రంలో 82 మందిదాకా ఇందువల్ల హతులైనట్లుతెలుస్తున్నది. కాంగ్వాన్ రాష్ట్రంలో 20 మంది వరిపోయారు. 212 మంది జాడ తెలియడంలేదు. 1000 ఇళ్ళు కొట్టుకుపోయినాయి. 17 వేల ఇళ్ళు దెబ్బతిన్నాయి. 28 వేల మంది నిరాశ్రయులైనారు. సైన్యాలు సహాయ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి.

కేరళ రాజకీయ పరిస్థితులు

ఎర్నాకులం, సెప్టెంబర్ 14: కేరళలో శంకర్ మంత్రివర్గం పతనానికి దారితీసిన రాజకీయ పరిస్థితులవల్ల కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం తన విచారాన్ని వ్యక్తం చేసింది.

ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం కార్యవర్గం నిన్న ఒక తీర్మానంచేస్తూ ప్రతిపక్ష వర్గాలవారుగాని, తిరుగుబాటు కాంగ్రెస్‌వాదులుగాని శంకర్ ప్రభుత్వం విధానాలపై ఎటువంటి ఆరోపణలు చేయలేక పోయారని, ముఖ్యమంత్రిపై వారనుచేసిన ఆరోపణలు అయోమయంగా వున్నాయని, ఇందుమూలంగా ప్రతిపక్షవర్గాలు ఎంతటిబాధ్యతా విరహితంగా వ్యవహరించింది, వ్యక్తం అవుతున్నదని విశదం చేశారు.

ఖట్మాండు, ఫిబ్రవరి 14:—1965 వసంతకాలంలో ఎవరెస్టు అధిరోహణను తలపెట్టిన భారతబృందానికి నేపాల్ ప్రభుత్వం అనుమతిని ప్రసాదించింది. కమండర్ కొహ్లీ ఈ బృందానికి నాయకత్వం వహిస్తారు.

బీరెన్ మిత్రా సంసిద్ధత

భువనేశ్వర్, సెప్టెంబరు 14, తమపై వచ్చిన ఆరోపణల పరిశీలనకు ఒక విచారణ సంఘం నియమించాలన్న సూచనను హర్షిస్తున్నామని ఒరిస్సా ముఖ్యమంత్రి పదవినుండి నిరమించుకుంటున్న శ్రీ బీరెన్ మిత్రా నిన్న ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

రాష్ట్ర శాసనసభా కాంగ్రెసుపార్టీ నాయకత్వానికి రాజీనామా ఇవ్వడానికి శ్రీ మిత్రాను కాంగ్రెసు కేంద్ర పార్లమెంటరీబోర్డు అనుమతించిన విషయం తెలిసిందే. ఆయన తన ప్రకటనలో ఇంకా ఇలా అన్నారు: "విచారణ సంఘాల చట్టంక్రింద విచారణ జరుగకుండా అప్పించుకునేందుకే నేను ముఖ్యమంత్రి పదవికి రాజీనామా ఇచ్చానని సూచిస్తూ కొన్ని ప్రముఖ పత్రికలు ప్రచురించిన వ్యాసాలు, సంపాదకీయ వ్యాఖ్యలు చూచి నాకు బాధ కలిగింది.

కౌలుదారీ బిల్లు పరిశీలన

హైదరాబాదు, సెప్టెంబర్ 14: ఆంధ్రప్రదేశ్ కౌలుదారీ బిల్లును మంత్రివర్గం సెప్టెంబర్ 30 వ తేదీన సమావేశమై పరిశీలిస్తుందని తెలుస్తోంది.

సమాచారశాఖ పనిచేస్తున్న తీరు

పరిశీలనాసంఘం గురించి ఇందిరాగాంధి వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 14: ఆకాశవాణి సహా సమాచారశాఖలోని అన్ని విభాగాలూ పనిచేస్తున్న తీరును పరిశీలించేందుకు సమాచారప్రసార ప్రత్రికలలో అనుభవము, ఆసక్తిగల వేత్తలతో ఒక సంఘాన్ని నియమిస్తామని, ఆ సంఘం పూర్తికాలం ఈవిధి శీలనకే వినియోగిస్తుందని సమాచార మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి ఇవ్వాళలోక్ సభలో తెలిపారు.

శ్రీమతి ఇందిర ఈ సభలో ప్రశ్నలకు ప్రత్యుత్తరం ఇవ్వటం ఇదే ప్రథమం.

ఆ సంఘం పరిశీలించనలసిన అంశాలు ఏలా నంత విశాల ప్రతిపదిక కలిగి వుంటాయనీ, పత్రికలకుకూడా జాగ్రత్తగా ఎంచుతానని ఆమె చెప్పారు.

బిరనీర్ జిల్లా పురాసభ్యత అవశేషాలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 14: రాజస్థాన్‌లోని బిరనీర్ జిల్లా కలిబంగ్ గ్రామంవద్ద సింధు నభ్యత అంటకు పూర్వపు సభ్యత తాలూకు అవశేషాలు అక్కడ జరుగుతున్న త్రవ్వకాలలో బయటపడ్డాయి.

కలిబంగ గ్రామం హనుమాన్‌ఘర్‌కు సమీపంలోవుంది.

382 మంది దుర్మరణం

సియోల్, సెప్టెంబరు 14: వరదలు, వర్షాలువల్ల సంభవించిన భూపతనాల మూలంగా దక్షిణకొరియాలో ఎట్లాలేదన్నా 382 మందిదాకా మరణించినట్లు తెలుస్తున్నది.

ఒక్క సియోల్‌లోనే 70 మందికిపైగా మరణించారు. క్యుంగిరాష్ట్రంలో 82 మందిదాకా ఇందువల్ల హతులైనట్లుతెలుస్తున్నది. కాంగ్వాన్ రాష్ట్రంలో 20 మంది వరిపోయారు. 212 మంది జాడ తెలియడంలేదు. 1000 ఇళ్ళు కొట్టుకుపోయినాయి. 17 వేల ఇళ్ళు దెబ్బతిన్నాయి. 28 వేల మంది నిరాశ్రయులైనారు. సైన్యాలు సహాయ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి.

కేరళ రాజకీయ పరిస్థితులు

ఎర్నాకులం, సెప్టెంబర్ 14: కేరళలో శంకర్ మంత్రివర్గం పతనానికి దారితీసిన రాజకీయ పరిస్థితులవల్ల కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం తన విచారాన్ని వ్యక్తం చేసింది.

ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం కార్యవర్గం నిన్న ఒక తీర్మానంచేస్తూ ప్రతిపక్ష వర్గాలవారుగాని, తిరుగుబాటు కాంగ్రెస్‌వాదులుగాని శంకర్ ప్రభుత్వం విధానాలపై ఎటువంటి ఆరోపణలు చేయలేక పోయారని, ముఖ్యమంత్రిపై వారనుచేసిన ఆరోపణలు అయోమయంగా వున్నాయని, ఇందుమూలంగా ప్రతిపక్షవర్గాలు ఎంతటిబాధ్యతా విరహితంగా వ్యవహరించింది, వ్యక్తం అవుతున్నదని విశదం చేశారు.

ఖట్మాండు, ఫిబ్రవరి 14:—1965 వసంతకాలంలో ఎవరెస్టు అధిరోహణను తలపెట్టిన భారతబృందానికి నేపాల్ ప్రభుత్వం అనుమతిని ప్రసాదించింది. కమండర్ కొహ్లీ ఈ బృందానికి నాయకత్వం వహిస్తారు.

ఆంధ్రప్రదేశ్‌లో నువ్వుల పంట

1963-64 వివరాలు

హైదరాబాద్, సెప్టెంబర్ 14: ఆంధ్రప్రదేశ్‌లో 1963-64 వ సంవత్సరంలో 5,62,800 ఎకరాలలో నువ్వుల పంట వేసినట్లు అంచనా. గత సంవత్సరం సుమారు 567,300 ఎకరాలలో ఈ పైరు వేయడం, జరిగింది. గత అయిదు సంవత్సరాలకు లెక్కకట్టిన సగటు పంట విస్తీర్ణం 5,59,900 ఎకరాలు. ఈ యేటి పంట విస్తీర్ణం నిరుటి విస్తీర్ణంకంటే 1 శాతం ఎక్కువ. గత అయిదుసంవత్సరాల సగటు విస్తీర్ణం కంటే 1 శాతం ఎక్కువ.

శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, నెల్లూరు, అనంతపురం, హైదరాబాద్, నిజామాబాద్, మెదక్, మహబూబ్‌నగర్, వరంగల్, ఖమ్మం, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాలలో ఇది ముఖ్యపంట. రాష్ట్రం మొత్తం మీద నువ్వుపంట వేసే విస్తీర్ణంలో 95 శాతం విస్తీర్ణం ఈ జిల్లాల్లో వుంది. ఈ ఏడాది ఈ పంటను విశాఖపట్నం జిల్లాలో సరుడు వేసినంత విస్తీర్ణంలోనే వేయగా శ్రీకాకుళం, పశ్చిమగోదావరి, కృష్ణా, గుంటూరు, కర్నూలు, అనంతపురం, కడప, నిజామాబాదు, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఎక్కువ విస్తీర్ణంలోనూ, మిగతాజిల్లాల్లో తక్కువ విస్తీర్ణంలోనూ వేశారు. దాదాపు అన్నిజిల్లాలలోనూ దాదాపు పరిస్థితి సాధారణంగా సంతృప్తికరంగా వున్నట్లు తెలుస్తున్నది. పైరు కోతలు ముగిశాయి.

1963-64 వ సంవత్సరంలో జరిపిన పంట కోత ప్రయోగాల ప్రాథమిక ఫలితాల ప్రాతిపదికపై ఉత్పత్తి 44,900 టన్నులకు అంచనావేశారు. నిరుటి సవరించిన అంచనా ఉత్పత్తి 43,100 టన్నులు. గత అయిదుసంవత్సరాలకు లెక్కకట్టిన సగటు ఉత్పత్తి అంచనా 39,100 టన్నులు. దీనిని బట్టి ఈ ఏటి ఉత్పత్తి నిరుటి అంచనా ఉత్పత్తికంటే 4 శాతం, గత అయిదేళ్ళ సగటు ఉత్పత్తికంటే 15 శాతం ఎక్కువ అయినట్లు తెలుస్తున్నది.

గుంటూరు ఎ. ఐ. సి. సి. వద్ద 'గోరా' సత్యాగ్రహం

హైదరాబాదు, సెప్టెంబరు 13:

సర్వోదయ నాయకుడు శ్రీ 'గోరా' నేడు నిలేఖరులతో మాట్లాడుతూ ఆడంబర వ్యతిరేకోద్యమం గురించి జిల్లాలలో ప్రచారం సాగించడానికి తాము, తమ సహచరులు నిశ్చయించినట్లు వెల్లడించారు. వచ్చేనెల 10, 11 తేదీలలో సూర్యాపేటలో సత్యాగ్రహులు, కార్యకర్తల, అభిమానుల సమావేశం జరుగుతుందన్నారు. గుంటూరులో ఆ. భా. కాం. సమావేశం సందర్భంలోకూడా తాము ఆడంబర వ్యతిరేక సత్యాగ్రహం జరుపదలచామని తెలిపారు. మంత్రులకు పూలదండలవేయడం వృథా ఖర్చుగా తాము భావిస్తున్నామన్నారు.

ఆంధ్ర భూదానసంఘం జేగంపేట నుంచి పాన 300 గ. వ్యక్తులాన్ని 'గోరా' కు ఇచ్చింది. అక్కడ ఒక సత్యాగ్రహశిబిరం ఏర్పాటు చేయదలచామని శ్రీ గోరా చెప్పారు.

అనంతపురంజిల్లాలో అధికవర్షాలవల్ల నష్టం

చెరువులకు గండ్లు: పెన్ననది వరదలు: జమ్మలమడుగువద్ద నష్టం

కడప, సెప్టెంబరు 13: పెన్నవరద నీటిలో బక జీవు-మునుగురితో కొట్టుకుపోవడాన్ని ఖదిరాబాదు (జమ్మలమడుగు తాలూకా) గ్రామస్తులు కొందరు చూచి, గేలములుచేసి ఏదోసరదాగా జీవును బయటికి లాగారు కాని, దానిలోవున్న మూడుశవాలు నదిలో కొటు కుపోయినట్టు ఇక్కడికిచేరిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది ఈ జీవుకు అనంతరం రిజిస్టారు నెంబరుకలదట!

పోలీసు సూపరింటెండెంటు శ్రీ ఆర్. కె. మునుస్వామిగారు విలేఖరులతో మాట్లాడుతూ నదిగట్లు వెంటవున్న పోలీసుస్టేషను లన్నింటికి, జాగ్రత్తగా కాపలాకాసి, ఈ శవాలను వెలికితీయాలని ఆదేశాలు పంపినట్టు చెప్పారు. నెల్లూరు పోలీసులకు కూడా ఇందుకు సంబంధించిన విజ్ఞప్తివెళ్ళింది.

వరదప్రమాదంలో మరణించినవారి కుటుంబాలకు జిల్లా కలక్టరు, పోలీసు సూపర్నింటెండెంటుగార్లు తమ సానుభూతిని తెలియజేశారు.

ఖదీరాబాదుగ్రామం నదికి పశ్చిమగట్టున వుంది. వరదలవల్ల దీనికి జమ్మలమడుగుకు మధ్య గత వాలుగురోజులుగా రాకపోకలులేవు. అధికారరీత్యా సమాచారం తెలియడంలేదు.

గత వాలుగురోజులుగా అధికవర్షాలు, వరదలువల్ల తాడిపత్రి-కడప, కడప-కోడూరు, కడప-సిద్ధవటంలమధ్య రాకపోకలు బంద్ అయినవి.

ఎనిమిదవలేదీన జమ్మలమడుగువద్ద అలుగురు ఎడ్లబండిలో పెన్ననదిదాటుతూ కొట్టుకుపోయారు. వీరి కుటుంబాలకు జిల్లా కలక్టరు శ్రీ వి. సుదర్శన్ తన సానుభూతిని తెలియజేశారు.

1964 లో కడపజిల్లాలో జరిగిన విపత్తు సంఘటనలలో ఇదొకటిగా ఉదాహరించారు. ఈ శవాల ఆచూకీతీయడానికికూడా జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ మునుస్వామి శక్తివంచనలేకుండా కృషిచేస్తున్నారు.

అనంతపురం జిల్లాలో చెరువులకు వరదలు

అనంతపురం, సెప్టెంబర్ 13: అనంతపురంజిల్లా మొత్తంమీద గత నెలరోజులకు పైగా విశేషంగా వర్షాలు కురుస్తున్నవి. ముఖ్యంగా దక్షిణతాలూకాలలో చెరువులన్నీ నిండి వరదలు తెచ్చినవి. కొన్ని దాటుదానికి వీలులేనివిధంగా వున్నవి. ఒకటి రెండు చెరువులగట్లు తెగగొట్టి నీరు బయటికిపోయేటట్టుచేశారు. ఈ చెరువులకింద వున్న గ్రామాలవారు వరదభయంతో బ్రతుకుతున్నారు.

పెద్దచెరువులకు బుక్కపట్టణం, ధర్మవరం, అనంతపురం చెరువులు సముద్రాలవలె వున్నవి. కుంటిమద్ది చెరువు మరపడాలేక బన్నులు నిలిచిపోయాయి. ఒక ప్రయాణికుడు దాటు ప్రయత్నించి ప్రవాహంలో కొట్టుకొని పోయాడని చెబుతున్నారు.

నిత్యం వర్షం కురుస్తున్నందున నాగసముద్రప్రాంతాలలో పైర్లు నాటడానికి రైతులు శ్రమపడుతున్నారు. కూలీలులభించక నానాబాధలు పడుతున్నారు. పాలఇండ్లు అనేకం కూలిపోయాయి. సుడిశిర తాలూకా గోవిందపురంలో 300 ఎకరాల పంట దెబ్బతిన్నది. హరిజనుల ఇండ్లు జలమయమైనాయి.

ఇంతవరకు అనావృష్టితో బాధపడుతున్న అనంతపురం జిల్లాకు ఇప్పుడు అధికవర్షాల బాధ వచ్చింది. ఇందువల్ల పంటలు ఎమి కాగలవన్నభయం రైతులలో వ్యాపించింది; పాలాకు ఆకుఎరువు లభించడంలేదు. ఈ ఏడాది సకాలంలో వర్షాలు కురిసినవని సంతోషించిన రైతులు అధికవర్షాలవల్ల నిస్పృహయులైనారు. (స్వ. వి.)

వైద్యకార్మికుల తగాదా: సామరస్య సాధన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబర్ 13: సెప్టెంబర్ 9 వ తేదీన వైద్య డిపార్టుమెంటు కార్మికులు, తత్సంబంధ అధికారుల మధ్య సామరస్యాన్ని సాధించే సమావేశం జరిగింది. లేబరేటరీ అసిస్టెంటులకు రు 70లు నుండి రు 100 ల వరకు ఉన్నగ్రేడు నివ్వటానికి అంగీకరించారు. ప్రాంతీయ సహాయ కార్మిక కమీషనర్ శ్రీ జె. గోపాల్ నాయుడు సమావేశానికి అధ్యక్షత వహించారు.

'రిస్క్' అలవెన్సుకు బదులుగా తరగతులలో నిమిత్తం లేకుండా రాష్ట్ర మంతటా వైద్య డిపార్టుమెంటు కార్మికులకు రోజుకు తలా 62 పైసల వరకు రెండు కోడిగుడ్లు, ఒక బన్. పళ్ళు, పాలు శీరు పాలు యివ్వటానికికూడా అంగీకారం కుదిరింది.

మహిళా సేవాసమాజం కార్యవర్గం ఎన్నిక

ఆగస్టు ఆఖరివారంలో మహిళా సేవా సమాజం సర్వసభ్య సమావేశాన్ని జరిపి ఈ దిగువ కార్యనిర్వాహకులను ఎన్నుకున్నది.

అధ్యక్షురాలు: శ్రీమతి ఎం. పద్మావతి శేషాచలపతి, ఉపాధ్యక్షులు: శ్రీమతి జె. రాధాబాయ్ నరసింగరావు, బి. అంబేలు సుబ్రహ్మణ్యం, శ్రీమతి ఎన్. రమాబాయ్ కృష్ణారావు, కార్యదర్శి, కోశాధికారి—శ్రీమతి లీలావతి కృష్ణశర్మ, సంయుక్త కార్యదర్శులు—శ్రీమతి వై. లలిత. డి. మహాలక్ష్మి.

1964-66 కు కార్యవర్గం సభ్యులు క్రిందివారిని ఎన్నుకున్నారు.

వారు శ్రీయుతులు వి. హనుమాయమ్మ, కె.బి. కానమ్మ, జి. శ్యామల, సూర్యకుమారి ఉమా రామచంద్రా రావు, శకుంతలా నారాయణరావు, సుశీలా కేవల్‌బందర్, మాధవరెడ్డి, రాజేశ్వరి, కనకవల్లి, ఎస్. సరోజా రామాచార్, పి తారా రాజేశ్వరరావు, బాల.

సిమెంటు కార్మికుల తగాదా పరిష్కారం

సెప్టెంబరు 8 వ తేదీన జరిగిన సమావేశంలో మంచిర్యాల సిమెంటువర్క్సు కార్మిక సమాఖ్య, యాజమాన్యవర్గం మధ్య అంగీకారం కుదిరింది. సమావేశంలో కార్మికులకు ఐ. ఎన్. టి. యు. సి. ఆంధ్రప్రదేశ్ విభాగం అధ్యక్షుడు శ్రీ జి. సంజీవరెడ్డి ఎం. ఎల్. ఏ., సమాఖ్య కార్యదర్శి శ్రీ ఎ. రఘురాములు ప్రాతినిధ్యం వహించారు. యాజమాన్యవర్గం తరపున మేనేజరు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసరు పాల్గొన్నారు.

ఈ ఒప్పందం ప్రకారం కార్మికులకు రు 1.40 ప్రత్యామ్నాయ బోనస్ యిస్తారని శ్రీ రఘురాములు ప్రకటించారు. ఇది ప్రొఫెస్ డిపార్టుమెంటులో పనిచేస్తున్న కంట్రాక్టు కార్మికులకు చెల్లిస్తారు. బట్టీ విభాగంలోని ఆపరేటర్లకు ప్రతిపదిక వేతనంలో 10 శాతంవరకు 'ఉష్ణ' భత్యం యివ్వటానికి యాజమాన్యవర్గం అంగీకరించింది. బోనస్ కమీషన్ సిఫార్సుప్రకారం కార్మికులకు వార్షిక బోనసు యివ్వబడుతుంది.

వినోబా జయంతి

సెప్టెంబర్ 11 వ తేదీన గాంధీభవన్‌లో 'వినోబా జయంతి' సందర్భంలో సర్వోదయ మండలి ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసింది.

పండిట్ నరేంద్రజీ దేశాన్ని దారిద్ర్యశాటకాలనుండి ఒక్క వినోబా మాత్రమే తప్పించగలరని అన్నారు. సర్వోదయ మండలి అధ్యక్షుడు శ్రీ ప్రభాకర్‌జీ, 'గోరా' కూడా వినోబాకు జోహార్లు అర్పించారు. తర్వాత వినోబాపై తీయబడిన ఒక డాక్యుమెంటరీ సినిమా ప్రదర్శింపబడింది.

ముక్తి, సౌభాగ్యం శాంతికోసం కృషి

— పోప్ విజ్ఞప్తి

వాటికన్‌సిటీ, సెప్టెంబరు 14: ముక్తికోసం, సౌభాగ్య సాధనకోసం, శాంతిస్థాపన కోసం సేవాబుద్ధితో అఖిల ప్రపంచంతోను సన్నిహిత సంబంధం ఏర్పరుచుకోవాలని పోప్ పాల్ నిన్నమధ్యాహ్నం వాటికన్ ప్రాసాదగవాక్షంనుంచి తన అనుచరులను దీవిస్తూ ఒక విజ్ఞప్తి చేశారు.

ఇవాళటి నుంచి ఇక్కడ "ఎక్యూమెనికల్ కౌన్సిల్" సమావేశం ఆరంభం అవుతుంది. ఈ సమావేశం జయప్రదం కావడానికి అంతా ప్రార్థనలు చెయ్యాలని కూడా పోపు అన్నారు.

ఆయన తమ ప్రసంగంలో ఇంకా ఇట్లా అన్నారు: భగవంతుని సామ్రాజ్యానికి చెందిన సంఘటనలు నెమ్మదిగా, ఒరుసెరుగుకుండా కొనసాగుతూ వుంటాయి. అట్లా అని మనకు పెద్ద ఆశలు వుండరాదని కాదు. ఆశ, ప్రార్థన ఒక జంట వంటివి. మనం ఎక్కువగా ప్రార్థనలు చెయ్యాలి.

"ప్రపంచం ఎంతో మారిపోయింది. మతం అంటే ఒక రకమైన నిరుత్సాహం పుట్టింది."

తీన్‌మూర్తి భవన్: ప్రభుత్వ నిర్ణయం

లోక్‌సభలో కొందరు ప్రతికూలపక్షస్థుల విమర్శ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 14: జవాహర్‌లాల్ నెహ్రూ ప్రధాని హోదాలో నివసించిన ప్రభుత్వ భవనం 'తీన్‌మూర్తి'ని అతని స్మృతి చిహ్నంగా ఎంచటానికి ప్రభుత్వంచేసిన నిర్ణయాన్ని లోక్‌సభలో నేడు కొందరు ప్రతికూలపక్షస్థులు విమర్శించారు.

ప్రభుత్వం బాగా ఆలోచించే ఈ విధంగా నిర్ణయించిందని, అది సరియైన నిర్ణయమనే మా అభిప్రాయమనీ, ఆ నిర్ణయాని కి తిరుగులేదనీ ప్రధానిమంత్రి లాల్‌బహదూర్ వక్కాణించారు. (సభలో పెద్ద ఎత్తున హర్షధ్వానాలు.)

ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీయుతులు ప్రకాశ్‌వీర్ శాస్త్రి, రామేశ్వర ఠాకూర్‌లు ఈ ప్రసక్తి తెచ్చారు: పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ లాల్‌బహదూర్ ప్రభుత్వ నిర్ణయాన్ని తెలిపారు. దాని పై అభిప్రాయాలు వచ్చాయి. వాటికి ప్రధాని ప్రత్యుత్తరమిచ్చారు.

శ్రీ నెహ్రూ స్మారకనిధి ఆగస్టు 14 వరకూ రూ. 8,34,000/లు వసూలు అయినట్లుకూడా శ్రీ సేన్ చెప్పారు.

మావ్ సే టుంగ్

హాంగ్‌కాంగ్, సెప్టెంబరు 12: చైనా కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు మావ్ సేటుంగ్

మహారాష్ట్రమద్యనిషేధ మంత్రి రాజీనామా

కాంగ్రెస్ అధ్యక్షునికి సమర్పణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 14: మహారాష్ట్ర మద్యనిషేధ శాఖమంత్రి శ్రీ పలూస్కర్ నే డిక్కడ కాంగ్రెస్ అధ్యక్షునికి తన రాజీనామా లేఖను సమర్పించారు.

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ శ్రీ పలూస్కర్ రాజీనామాలేఖను మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్‌కు ఒకట రెండురోజుల్లో పంపుతారని భావిస్తున్నారు.

శ్రీ పలూస్కర్, కాంగ్రెస్ అధ్యక్షుణ్ణి కలుసుకున్న తరువాత పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ తాను, తన రాజీనామాలేఖను కాంగ్రెస్ అధ్యక్షునికి సమర్పించానని, యీ విషయాన్ని ఆయన నిర్ణయానికి వదిలివేశానని తెలిపారు.

కాంగ్రెస్ అధ్యక్షునితో తాను ఒకగంట సేపు జరిపిన గోష్ఠిలో, తనపై అశ్లీలపత్రికలువేసిన కొన్ని విమర్శలదృష్ట్యా తన వరిస్థితిని వివరించానన్నారు.

"కాంగ్రెస్ యోధుడుగా కాంగ్రెస్ అధ్యక్షునికి రాజీనామా లేఖ యిచ్చాను. నా రాజీనామాను ఆయన ఆమోదించేటట్లయితే ఆ లేఖను తన వద్ద ఉంచుకుంటారు. లేకపోతే ముఖ్యమంత్రికి పంపుతారు' అన్నారు.

తన రాజీనామాలేఖలోని విషయాలను ఖరారుపెట్టటానికి శ్రీ పలూస్కర్ నిరాకరించారు.

మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ శ్రీ పలూస్కర్‌ను రాజీనామా చేయవలసిందిగా ఇంతకుముందు సలహా ఇచ్చివున్నారు.

తన భర్తఅయిన శ్రీ పలూస్కర్, మరో పలుగురు యితరులు కలిసి, ఒక విడాకులపత్రం మీద నిర్బంధించి సంతకం చేయించినట్లు ఆరోపిస్తూ శ్రీమతి సుభద్రాబాయ్ పలూస్కర్ ఒక బొంబాయి మేజిస్ట్రేటుకోర్టులో ఒక అభియోగాన్ని దాఖలుచేసి ఉన్నారు.

శ్రీమతి సుభద్రాబాయ్, 'మరాటా' అనే ఒక వార్తాపత్రిక సంపాదకుడు ముద్రాసకుడు అయిన శ్రీ పి. కె. అత్రే, మరోయిద్దరు కలిసి, యీ విడాకులను గురించిన ఒక తప్పుడు గాథను ప్రకటించవలసిరాని పేర్కొంటూ, శ్రీ పలూస్కర్ ఆకోలాలోని ఒక న్యాయస్థానంలో పరువునష్టపుదావా దాఖలుచేశారు.

తన భార్యనుంచి ఒక సక్రమమైన విడాకులపత్రాన్ని ఐదు సంవత్సరం ఏప్రిల్ 11 న పొందివున్నానని, ఆకోలా న్యాయస్థానం ముందుంచిన ఒక తప్పిదనిట్‌లో శ్రీ పలూస్కర్ పేర్కొని ఉన్నారు.

అధికాహారోత్పత్తి కృషి

గ్రామీణసంస్థల పాత్ర: విద్యామంత్రి చాగ్లా వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 13: దేశంలో గ్రామీణ సంస్థలు వ్యవసాయాన్ని గురించి విశేషంగా నేర్పవలసి యున్నదని విద్యామంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా నిన్న ఇక్కడ ఉద్ఘాటించారు.

ఈ సంస్థల్లో మందకోశావసరం-ఉత్పత్తిని ప్రమాణ పరిమాణాల్లో పెంచటంగూర్చి నేర్పటానికి గట్టిశ్రద్ధ వహించాలని ఆయన సూచించారు.

శ్రీ చాగ్లా గ్రామీణ ఉన్నతవిద్య తాలూకు జాతీయసంఘం సమావేశానికి ప్రారంభోత్సవం చేశారు. దేశంలో ఆహారకొరత ఏర్పడిఉన్న ప్రస్తుత సందర్భంలో గ్రామీణ ఉన్నతవిద్యకు మరింత ప్రాముఖ్యత ఏర్పడిందని శ్రీ చాగ్లా తెల్పారు.

గ్రామీణసంస్థలు ఆహారోత్పత్తిని పెంచటానికి ఇతోధికంగా సాయపడగలవని, వ్యవసాయాభివృద్ధికి పాటుపడటంలో ఇవి విద్యార్థులకు శిక్షణయివ్వగలవని ఆయన చెప్పారు. దేశవ్యవసాయాన్ని గురించి ఆలోచించటమే తమ ప్రధానలక్ష్యంగా భావించుకునేట్లుగా ఈవిద్యార్థులకు శిక్షణయివ్వాలి. వారికి వ్యవసాయానికి సంబంధించిన ఆధునిక శాస్త్రీయపద్ధతులను ప్రయోగించటంలో శిక్షణ యివ్వాలి. వారికి ఎరువులు, తదితర ఆధునిక సాధనాలను ఉపయోగించట మెలాగో నేర్పి ఉత్పత్తిని పెంచటానికి, ఆహార విషయంలో స్వయం సమృద్ధిని సాధించటానికి సాయపడాలని శ్రీ చాగ్లా కోరారు.

ఈ సందర్భంలో ఆయన గ్రామీణ ఉన్నత విద్య ప్రస్తుతం పట్టణాలలోఉన్న సంస్థల సమానాలా తయారుకాకూడదని కోరారు.

అడ్మినిస్ట్రేటివ్ ఉద్యోగాలకు చేతులు చాచే అలవాటు దేశంలో విపరీతంగా ఉన్నదని, ఈ సంస్థల్లో చదువుకునే యువతీయువకులు కూడా ఆ మార్గం పట్టకుండా చూడవలసి ఉన్నదని శ్రీ చాగ్లా సూచించారు.

దేశంలో ప్రస్తుతం ఉన్న జంట సమస్యలు ఆహారోత్పత్తి తగినంతగా లేకపోవటం, జనాభా సంతతిపెరుగుదల గ్రామీణ సంస్థలు మొదటి సమస్యను తగ్గించటానికి సాయపడగలవు. ఈ సంస్థలు దేశానికి అవసరమైనవదేమిటో యువతీ యువకులకు స్పష్టంచేయగల్గితే ఇది సాధ్యమవుతుందని శ్రీ చాగ్లా తెల్పారు.

మాఘైనదిలో బోటు ప్రమాదం

వారణాసి, సెప్టెంబర్ 14: బాలియా జిల్లా దౌతన్‌పూర్ సమీపంలో మాఘైనదిలో గత శనివారంనాడు జరిగిన బోటుప్రమాదంలో 14 మంది దాకా గల్లంతైనట్లు అధికార వార్తవచ్చింది. ఇంతవరకు 11 మంది శవాలు కన్పించాయి. నదిలో మునిగిపోయిన వారిలో స్త్రీలు, పిల్లలుకూడా వున్నారు.

పార్లమెంటులోని వివిధరాజకీయపక్షాల నాయకులగు ఈ 12 వ తేదీన ఎన్నికల సంఘం న్యూఢిల్లీలో సమావేశపరచినప్పటి చిత్రం. సమావేశం రెండురోజులపాటు కొనసాగింది. చిత్రంలో చీఫ్ ఎలెక్షన్ కమిషనర్ శ్రీ కె. వి. కె. సుందరంను, శ్రీయుతులు మహమ్మద్‌కోయ, (ముస్లింలీగ్), ఎ. కె. గోపాలన్ (కమ్యూనిస్టు), ఎం. ఆర్. మసాని (స్వతంత్ర), హీరెన్ ముఖర్జీ (కమ్యూనిస్టు), పి. కె. వాసుదేవన్‌నాయర్ (కమ్యూనిస్టు), శ్రీమతి రేణుచక్రవర్తి (కమ్యూనిస్టు) ప్రభృతులను చూడవచ్చు. జనసంఘం, కాంగ్రెసుపార్టీల సభ్యులు ఈ సమావేశంలో పాల్గొనలేదు.

రాష్ట్రవార్తలు

లక్కవరంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

(స్వకీయ విలేఖరి)

రాజోలు, సెప్టెంబరు 14. లక్కవరంలో రాజోలు బ్లాకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మొన్న సహకారశాఖ మంత్రి శ్రీ తోట రామస్వామి శంకుస్థాపనచేశారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు, తూర్పు గోదావరిజిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ ఎస్. బి.సి.డి.సత్యనారాయణరావు అధ్యక్షత వహించారు. ఈ ఆరోగ్యకేంద్రానికి రు 10 వేలు నగదు, కొంతభూమి విరాళంగా యిచ్చిన 'మంగెన' వారి కుటుంబానికి చెందిన శ్రీ ఎం. సత్యనారాయణ మూర్తి అతిథులకు స్వాగతం చెప్పారు. శ్రీ రామలింగరాజు (ఎం. ఎల్. సి.) సభను ప్రారంభించారు. రాజోలు సమితి అధ్యక్షుడు శ్రీ మంగెన వేణుగోపాలం వందనసమర్పణచేశారు. సభకు శ్రీయుతులు దంటు భాస్కరరావు, పి. పద్మనాభం, భాగన్న గెడ్డం మహాలక్ష్మి, వల్లా వెంకట్రావు, కందుకూరి సూర్యనారాయణ, కె. దయాసంద రాజు, బొళ్లా సత్యనారాయణమూర్తిగార్లు పాల్గొనియున్నారు.

లక్కవరంలో తాత్కాలికంగా ఏర్పాటుచేసిన ఆరోగ్యకేంద్రానికి కలెక్టరు డా. రామ్ కె. వేపా ప్రారంభోత్సవంచేశారు.

అంతకుముందు మంత్రి శ్రీ రామస్వామి రాజోలు పరిషత్ హయ్యర్ సెకండరీస్కూలు లేబొరెటరీలోకు శంకుస్థాపనచేశారు. శ్రీ ఎస్. సూర్యనారాయణమూర్తి మంత్రికి, యితర అతిథులకు స్వాగతం చెప్పారు. శ్రీ దారవరెడ్డి వెంకట్రామయ్య స్వాగతపత్రాన్ని చదివి మంత్రికి సమర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు శ్రీ ఎస్. బి. పి. కె. సత్యనారాయణరావు అధ్యక్షత వహించారు. శ్రీ రామలింగరాజు (ఎం. ఎల్. సి.) సభను ప్రారంభించారు. స్కూలు ఉపాధ్యాయులు మంత్రికి స్వాగతపత్రం సమర్పించారు. శ్రీ కస్తూరి వెంకటావధానం వందన సమర్పణ చేశారు.

ప్రాథమిక పాఠశాల భవన ప్రారంభోత్సవం

ప్రాథమిక పాఠశాలభవనానికి మంత్రి శ్రీ రామస్వామి ప్రారంభోత్సవం జరిపారు. ఈ పాఠశాల భవనానికి కీ. శే. ముప్పర్తి వెంకటరత్నం పేరుపెట్టబడినది. కీ. శే. వెంకటరత్నంగారి చిత్రపటాన్ని కూడా మంత్రి శ్రీ రామస్వామి ఆవిష్కరించారు. మోరి పంచాయతీ అధ్యక్షుడు శ్రీ ముప్పర్తి సత్యనారాయణమూర్తి మంత్రికి అతిథులకు స్వాగతం చెప్పారు.

అనంతరం మంత్రిగారు పద్మరాజపురానికి వెళ్లారు. అక్కడి మంచినీటి సరఫరాపథకానికి కలెక్టరు డా. రామ్ కె. వేపా ప్రారంభోత్సవం జరిపారు. మంత్రికి, అతిథులకు ఆరాతి శ్రీ రామలింగరాజు (ఎం. ఎల్. సి) తన ఇంటిలో విందుచేశారు.

దొంగలముఠా సభ్యుని అరెస్టు

గుంటూరు, సెప్టెంబరు 12: ఇటీవల గుంటూరు పట్టణంలో జరిగిన దొంగతనాల సందర్భంగా వలసాని వెంకటేశ్వర్లు (తాడేపల్లి ఉల్లంగిపిట్ట) అనే గజదొంగను గుంటూరు పోలీసు సూపరింటెండెంటు డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు అదితర ప్రత్యేక పోలీసు సిబ్బంది సహాయంతో అరెస్టు చేశారు.

ఈ గజ దొంగనుండి 8 సవరనుల బంగారు హారముకూడా స్వాధీనముచేసుకున్నట్లు తెలుస్తున్నది.

ఈ దొంగతోపాటు దొంగతనాలు జరిపే ఎరుకల ముఠానాను అరెస్టు చేసేందుకు సర్వవిధాల కృషిజరుగుచున్నది. (స్వ. వి.)

భారతీయ జనసంఘ్ వార్షిక సమావేశం

విజయవాడ, సెప్టెంబర్ 7: భారతీయ జన సంఘ్ 12వ వార్షిక సమావేశము వచ్చే జనవరి 23, 24 తేదీలలో విజయవాడలో జరుగుతుందని ప్రధాన కార్యదర్శి శ్రీ దీనదయాల్ ఉపాధ్యాయ నేడిక్కడ ప్రకటించారు. ఈ సమావేశానంతరము భారతీయ ప్రతినిధిసభ (జనరల్ కౌన్సిల్) రెండు రోజులు జరుగుతుందని, గ్వాలియర్ సమావేశంలో సమర్పించబడిన, జనసంఘ్ సూత్రాలు, విధానాలను ఈ ప్రతినిధి సభలో ఖరారు చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు.

సీతానగరం వర్కుషాపులో సమ్మె

విజయవాడ, సెప్టెంబరు 14: విజయవాడకు సమీపంలోని సీతానగరంలోవున్న పి. డబ్ల్యు. డి. వర్కుషాపులోని 300 మంది కార్మికులు వేతనాలమార్పు, జీవనవ్యయాన్ని బట్టి కరువుభత్యం వగైరాలు కోరుతూ నేటి ఉదయం నుంచి సమ్మె ప్రారంభించారు.

మజ్దూర్ సంఘనాయకుడు శ్రీ కె. వెంకటేశ్వరరావుగారు ఆరుగురు మినహా మిగిలిన 500 మంది కార్మికులు సమ్మెలో పాల్గొన్నట్టు చెప్పారు. కాని అధికారులు మాత్రం 300 మంది పనులు చేస్తున్నట్టు వెల్లడించారు. సమ్మె చేస్తున్నవారు పనులలోకి రాదలచినవారిని వెళ్లనివ్వకుండా పికెటింగ్ చేశారని, పోలీసుల జోక్యంమీద పెక్కుమంది పనులలోకి రాగలిగారని వర్కుషాపు అధికారులు చెప్పారు. (పి. టి. ఐ.)

రాజమండ్రిలో కలరా

రాజమండ్రి, సెప్టెంబరు 9: రాజమండ్రిలో ఈనెలలో 20 మందికి కలరా సోకినట్లూ అందులో ముగ్గురు చనిపోయినట్లూ, మున్సిపల్ ఆరోగ్యశాఖకు రిపోర్టులువచ్చాయి. అందుమీద మున్సిపల్ ఆరోగ్యాధికారి డాక్టర్ గాంధీపట్టణంలోని అన్ని ప్రాంతాలలో కలరా వ్యాధినిరోధక కార్యక్రమం భారీగా ప్రారంభించారు. (స్వ. వి)

పత్రికారంగంలో గుత్తయాజమాన్యం

రాజ్యసభలో పలువురివిమర్శ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 12: రాజ్యసభ నేడు ప్రెస్‌కౌన్సిల్‌బిల్లుపై చర్చను కొనసాగించింది. చాలామంది సభ్యులు పత్రికారంగంలో గుత్తయాజమాన్య ప్రాబల్యాన్ని తీవ్రంగా విమర్శించారు.

శ్రీ భూపేశ్‌గుప్త తమ ప్రసంగాన్ని కొనసాగిస్తూ, కమ్యూనిస్టుపార్టీదే ఈ రంగంలో 'విశేషమైన గుత్తయాజమాన్య 'అన్న ఉపమంత్రి పట్టాభిరామన్ మాటను ఖండించారు. దేశంలోగల పత్రికలన్నిటి ప్రచారం రెండు కోట్లుకాగా కమ్యూనిస్టుపార్టీకివున్న 27 పత్రికల మొత్తం ప్రచారం 82,920 మాత్రమేనని ఆయన అన్నారు. ప్రెస్ కౌన్సిల్‌లో వర్కింగు జర్నలిస్టులకే స్థానం వుండాలని యజమానులైన సంపాదకులకు తావు వుండరాదనీ శ్రీ గుప్త అన్నారు.

శ్రీ బి. కె. పి. సిన్హా (కాం) గుత్తయాజమాన్యంకంటేకూడా సమాదరకమైనది విదేశస్థుల ఆర్థిక సహాయంతో పత్రికలను నడపటం అన్నారు. చాలా పత్రికలు ఒక్కయాజమాన్యం క్రిందవుండే ధోరణి పెరుగుతున్నదనీ అది తగదనీ అన్నారు. ప్రెస్‌కౌన్సిలుకు ప్రధాన న్యాయమూర్తి వి చేర్మన్‌గా నామినేట్ చేయటం అనుచితమన్నారు.

శ్రీ నిరోద్‌ఘోష్ గుత్తయాజమాన్యాన్ని విచ్ఛిన్నం చేయాలనీ సంపాదకులకూ, పత్రికా రచయితలకూ స్వేచ్ఛసమకూర్చాలనీ అన్నారు. పత్రికల యజమానులకు ప్రెస్ కౌన్సిల్‌లో స్థానం వుండరాదన్నారు.

శ్రీ జి. మురహరి ఈ బిల్లులో ఏర్పాటు అయే ప్రెస్‌కౌన్సిల్‌వల్ల పత్రికా స్వేచ్ఛ అనేది ఒకగూడదనీ, ప్రస్తుతం పత్రికలను అధీనంలో వుంచుకొన్న కొద్దిమంది పెట్టుబడిదారులకుగల స్వేచ్ఛమాత్రమే రక్షించబడుతుందనీ అన్నారు.

రబ్బరుతో గర్భ నిరోధక సాధనాలు

కేరళలో ఫ్యాక్టరీ స్థాపనకు యోచన

త్రివేంద్రం, సెప్టెంబరు 12: రబ్బరుతో గర్భనిరోధక సాధనాల ఉత్పత్తికిగాను ప్రభుత్వరంగంలో ఫ్యాక్టరీనిర్మాణం విషయంలో కేరళగూడా కేంద్ర రబ్బర్ బోర్డులో వున్నట్లు భారతప్రభుత్వ కుటుంబ నియంత్రణ, ఆరోగ్యసేవల డైరెక్టర్ జనరల్ డా. బెనర్జీ నేడు ఇచ్చట వెల్లడిచేశారు.

ఈ కర్మాగారం నిర్మాణానికి అనేక ప్రదేశాలు ఆలోచనలో వున్నాయని, వానిలో కేరళ గూడా ఒకటి అని ఆయన అన్నారు.

పాక్ అధ్యక్షపదవి పోటీకి ప్రతిపక్షాల నిర్ణయం

కరాచి, సెప్టెంబరు 13: పాకిస్తాన్ అధ్యక్షపదవికి జరుగనున్న ఎన్నికలలో పోటీ చేసేందుకు సమిష్టిగా ఒక అభ్యర్థిని నిర్ణయించుకునే నిమిత్తం, దేశంలోని పదు ప్రతిపక్షాలనాయకులో నేడిక్కడ సమావేశమయ్యారు.

ఆ ప్రతిపక్షాలు ఇవి: నేషనల్ అవామీ పార్టీ, నిజామీ ఇస్లాం, అవామీలీగ్ కౌన్సిల్, ముస్లిమ్‌లీగ్, జమ్మతే ఇస్లాం (ఈ పార్టీని ఇప్పుడు ప్రభుత్వం నిషేధించింది.)

ప్రాంతీయక ప్రజాస్వామ్యాలకు (రెండు రాష్ట్రాలలోనూ కలిపి 80 మందిమంది అభ్యర్థులు ఎన్నిక అవుతారు) అధ్యక్షపదవికి, జాతీయ శాసనసభకు, రెండు రాష్ట్ర శాసనసభలకు జరుగనున్న ఎన్నికలలో సమిష్టిగా పోటీచేసేందుకు ఈ పదుపార్టీలు తొమ్మిది అంశాలుకల ఒక కార్యక్రమాన్ని ఇదివరకే రూపొందించుకున్నాయి.

నేషనల్ అవామీపార్టీనాయకుడు మౌలానా భషానీ, మాజీ ప్రధానమంత్రి, నిజామీ ఇస్లామ్ సమావేశకర్త అయిన చౌధరీ మహమ్మదాలీ ప్రతిపక్షాల ప్రయత్నంలో పాల్గొనవచ్చు.

జమ్మతే ఇస్లామీపార్టీ మరుసటి ఒక సంవత్సరం క్రితం నిషేధించబడింది. మౌలానా మౌదూదీసహా ఆపార్టీకిచెందిన పలువురునాయకులు అప్పటినుంచి నిర్బంధంలో ఉన్నారు.

మాజీమంత్రి అరెస్టు

పాకిస్తాన్ మాజీ కాబినెట్‌మంత్రి మౌల్వీ ఫరీద్ అహమ్మద్ ఈనేల ఉదయం లాహోర్‌లో అరెస్టుచేయబడ్డారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలను రెచ్చగొట్టే ప్రసంగాలు చేస్తున్నట్టు ఆయనమీద ఆరోపణ లేవటం జరిగింది.

శ్రీ ఫరీద్ అహమ్మద్, నిజాం ఉల్ ఇస్లాం అనే మతపక్షంలో సముఖసభ్యుడు. "దేశంలో స్వేచ్ఛగా, న్యాయంగా ఎన్నికలు జరుగనివ్వరాదని ప్రభుత్వం కృతనిశ్చయమై ఉన్నది" అని మాజీ ప్రధాని, ఆ పార్టీ నాయకుడు అయిన శ్రీ చౌధరీ మహమ్మదాలీ అన్నారు.

1965 మార్చి మాసంలో అధ్యక్షుణ్ణి ఎన్నుకోవలసిన ఎలెక్టోరల్ కాలేజీకి వచ్చే నెలలో 80 మంది సభ్యులను ఎన్నుకొనటం జరుగుతుంది.

పంచాయతీరాజ్ ఆర్థిక సహాయ సంస్థలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 14: పంచాయతీరాజ్ ఆర్థికసహాయ సంస్థలను రాష్ట్రాలలోనేగాక, కేంద్రంలోకూడా ఏర్పాటుచేయదలచినట్లు సమాజ వికాసశాఖమంత్రి శ్రీ బి. వి. కే. మూర్తి ఇవాళరాజ్యసభలో ఎ. బి. వాజపేయీ ప్రశ్నకు సమాధానం చెప్పారు.

ఈ ఆర్థికసహాయసంస్థలు పంచాయతీలకు బుణాలిస్తాయని రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రప్రభుత్వాలు పంచాయతీరాజ్ సంస్థలు, ఈ ఆర్థిక సహాయ సంస్థలకు కావలసిన పెట్టుబడి ధనాన్ని సమకూర్చవలసి ఉంటుందని, త్వరలో ఈ సంస్థల ఏర్పాటుకు సంబంధించిన శాసనం ప్రతిపాదింపబడుతుందని మంత్రి విశదంచేశారు.

రష్యా సహాయం కొనసాగింపు

రాధాకృష్ణన్ హర్షం

మాస్కో, సెప్టెంబర్ 13: నిన్ననిక్కడి భారత రాయబారి కార్యాలయంలో సోవియట్ అధ్యక్షుడు మికోయాన్, ప్రధాని క్రుశ్చేవ్‌ల గౌరవార్థం జరిగిన విందులో రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ప్రసంగిస్తూ భారత్ ఆర్థికవ్యవస్థను పటిష్టం చెయ్యడానికి రష్యా ఇంతవరకు చేసిన సహాయానికి ధన్యవాదాలర్పించి ఇకముందు కూడా అది కొనసాగగలదనే వాగ్దానం చేసినందుకు హర్షం వెలిబుచ్చారు. మానవకోటిని ఎదుర్కొంటున్న సమస్యలను రష్యా, భారత్‌లు మానవతాదృక్పథంతో పరిష్కరించ యత్నిస్తున్నాయన్నారు.

శ్రీ మికోయన్ తన సమాధానంలో తనను, శ్రీ క్రుశ్చేవ్‌ను భారత్‌కు రాష్ట్రపతి ఆహ్వానించడంగురించి ప్రస్తావించి ముందు మాస్కోలోని భారతగడ్డకు (రాయబారికార్యాలయానికి) వచ్చామని తమ మాషకోసం అన్నారు. క్రుశ్చేవ్ కలుగజేసుకొని "మనమిద్దరంరావడమేకాక వెంట కొందరు మంత్రులను కూడా తీసుకొనివచ్చాము!" అని అన్నారు. అన్ని విషయాలలోను సమృద్ధిసాధించి నిజమైన కమ్యూనిస్టురాజ్యంగా రష్యాను అభివృద్ధిపరచడమే తమ లక్ష్యమని శ్రీ మికోయన్ తన ప్రసంగక్రమంలో అన్నారు. నిరాయుధీకరణకు కృషిచెయ్యవలసిన అగత్యాన్ని వివరించారు.

నిన్న స్టానిస్లావ్‌స్కీ థియేటర్‌లో హంసద్వీప నృత్యప్రదర్శనను రాష్ట్రపతి బృందం తిలకించారు.

నడుమునొప్పి

ఒకే ఒక సారిడన్ 'రోష్'

నొప్పిని పోగొట్టును, నీరసదేర్చును, నపొత్సాహమును కలిగించును

ఒకే సారిడన్ బిళ్ల దాలును ఒక బిళ్ల ఖరీదు 13 నయా పైసలు

'రోష్' తయారు

ఫైజర్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్

మీకు కావలసిన బెల్టులను క్రాంప్టన్స్ వారి వద్దనే కొనండి. వారికి బెల్టులను గురించి బాగుగా తెలియును.



దక్షిణ భారత ఏజెంట్లు: ఫెన్నర్

పారిశ్రామిక 'వి' బెల్టులకు ఫ్యాన్ బెల్టులకు, పుల్లీలకు

మీయొక్క బెల్టులకు సంబంధించిన సమస్యలను మాలో సంప్రదించండి. మా ప్రతిభను అనుభవమును మీకు వినియోగించుకొనండి.

ది క్రాంప్టన్ ఇంజినీరింగ్ కంపెనీ (మద్రాసు) లిమిటెడ్,

హెడ్ఆఫీసు: సెకండు లైను బీచ్, మద్రాసు-1

బ్రాంచీలు: కోయంబత్తూరు, మదురై, బెంగళూరు, సికింద్రాబాదు, విజయవాడ

NT/CE/F/1900a

స్నేహితులకు నమస్కారాలు! మీ ఫిలిప్స్ రేడియో డీలరుని నేను!



ఫిలిప్స్ ట్రాన్సిస్టర్ ఫిలెట్టినా

అతి తక్కువ ధరలో అన్ని వేవులతో ట్రాన్సిస్టర్ సెట్!

దీని కొన్ని విశిష్టమైన నోవోసోనిక్ లక్షణాలు:

- సులభమైన ట్యూనింగుకు నిదివిగా పాడుగైన డయలు ధరా మీటరు ట్యూనింగ్ అమరిక.
- అతి తక్కువ బ్యాటరీ ఖర్చుకుగాను ప్రత్యేకంగా విధానింపబడినది — ఒక గంటవింటే ఖర్చు 1¼ పైసా మాత్రమే.
- విశిష్టమైన వాల్యూముకు హై ఇంపీడెన్స్ లౌడ్‌స్పీకర్.

ఎంతటి స్వర విశిష్టత! ఎంత మంచి పెట్టుబడి!

మీ ఫిలిప్స్ రేడియో డీలరును అడగండి

సరియైన రేడియో సెట్‌ను ఎంపికచేసి మంచి ప్రతిఫలాన్ని పొందడానికి ఇతడు మీ కెప్పుడూ సహకరించడానికి అనుమతిస్తారు. ప్రతి ఫిలిప్స్ డీలరువద్ద ఫిలిప్స్ ఫ్యాక్టరీలో తర్ఫీదుపొందిన శిక్షణలుంటారు. నమ్మకమైన ఫిలిప్స్ విడిభాగాలను అమ్ముతారు.

మోడలు: బి2సిఎ 29టి
6 ట్రాన్సిస్టర్లు, 2 డయోడులు;
2 వేవు బ్యాండులు, 9 వోల్టు బ్యాటరీకి
వెల: రూ. 278/- లు
ఎక్స్‌టెన్షన్ సుంకంతో (ఇతర పన్నులదనము)

ఫిలిప్స్ నోవోసోనిక్ రేడియో

PHILIPS

విశిష్టమైన శబ్దగ్రహణానికి ఫిలిప్స్ ఆంటెన్నా ఆదర్శమైన బాట్ డోర్ ఏరియల్

అధికారం పొందిన ఫిలిప్స్ రేడియో వర్తకులు ఆంధ్ర

చంద్రమోహన్ అండ్ కో, ట్రంక్ రోడ్డు, కడప
సినీ ఆర్ట్ ఎంటర్‌ప్రైజెస్, రేడియో డీలర్లు, మదనపల్లి
సిటీ ఎంపోరియం, రేడియో డీలర్లు, రాష్ట్రపతి రోడ్డు, కణుకు (వ. గో. జిల్లా)
సిటీ ఎంపోరియం, పవర్‌పేట, స్టేషన్ రోడ్డు, విశాఖపట్నం (వ. గో. జిల్లా)
కే. యస్. కోసిగి అండ్ సన్స్, చౌక్ బజార్, కర్నూలు
మాడరన్ ఆటో స్టోర్స్, కాన్వెంట్ పీథి, విజయవాడ
నేషనల్ సౌండ్ ఇంజనీరింగ్ వర్క్స్, మెయిన్ రోడ్డు, కాకినాడ
సాయినాథన్ అండ్ కో. ట్రంక్ రోడ్డు, నెల్లూరు
వాసవి జనరల్ స్టోర్సు, పోస్టు బాక్సు నెం. 22, తిమ్మంపర్తి (పి. ఒ.) గుంతకల్లు
విజయ అండ్ కో, మెయిన్ రోడ్డు, గుంటూరు
వైజాగ్ రేడియో కంపెనీ, మెయిన్ రోడ్డు, విశాఖపట్నం

వ. వారం

త్రిదేవ చిత్రస్వీకర్త

దొంగలు-దొరలు (తెలుగు)

B. R. పంతులు

దర్శకత్వం: పి. వెంకటసారథి రెడ్డి

పూర్ణా థియేటర్ NAVADANS

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Acting Editor: P. SriRamulu, Phone: Madras: 22244&21747. Hyderabad.42703.